ninadam.in


# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం, ఆగష్టు 5, 2025 | సంపుటి - 21 | సంచిక 321 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## సర్క్యులర్ ఎకానమీకి

# నాంది పలకాలి

### ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు

### విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యం

### అభివృద్ధి సూచికలపై సెం చంద్రబాబు సమీక్ష

**అమరావతి (నినాదం):** ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడిరపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, –టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, ▸▸వివరాలు 2లో



## సూపర్ సిక్స్ హామీల్లో

# ఉచిత బస్సు ప్రయాణం

### ఆగస్టు 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి

**అమరావతి (నినాదం):** సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని

## అదనపు జడ్జిగా జస్టిస్

# తుహిన్ కుమార్ ప్రమాణం



**అమరావతి (నినాదం):** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000–2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010–14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండిరగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016–17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూసోరెన్

# కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ



వివరాలు 2లో..

**రాంచి, (నినాదం):** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడిరచారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు.



## తిరుమల భద్రతకు

# టిటిడి పెద్దపీట

- ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా
- భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్

**తిరుమల, (నినాదం):** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ▸▸వివరాలు 2లో

## తెలంగాణ వ్యాప్తంగా

# భారీ వర్షాలు

- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన
- నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్
- అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక



2

# పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

### 15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్ - వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి (నినాదం):** 2025–26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028–29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ –క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు– ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సీలు) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలి పారు. 2025–26 సంవత్సరంలో జరి గే పి.జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభు త్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాల జీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ▸▸వివరాలు 2లో



## సరిహద్దుల్లో చైనా

# ఆక్రమణలు

### రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక

### ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు



**న్యూఢిల్లీ, (నినాదం):** సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ▸▸వివరాలు 2లో

## రఘురామపై

# కానిస్టేబుల్ కేసు

### ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ

### అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా



2

## వాట్సాప్ గవర్నెన్స్‌పై

# ప్రజల్లో విస్తృత అవగాహన

### సచివాలయాలు పరిధిలో నేడు ర్యాలీలు: కలెక్టర్



**ఏలూరు, (నినాదం):** వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు ప్రతీ నెల 5వ తేదీన జిల్లాలోని అన్ని సచివాలయాలు ▸▸వివరాలు 2లో

# భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తా



### ఆక్రోశం వెల్లగక్కిన ట్రంప్

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెల్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును ▸▸వివరాలు 2లో

# స్కూటీని ఢీకొన్న లారీ

### ముగ్గురు విద్యార్థుల దుర్మరణం




2



## కాళేశ్వరం కమిషన్‌కు

# కేబినేట్ ఆమోదం


### అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

### లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

### అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

***కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు.***

**హైదరాబాద్, (నినాదం):** క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు– కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడిరది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది.



వివరాలు 2లో..

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో

# రూ.84వేల కోట్ల అప్పు

- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ-అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. వివరాలు 2లో..




# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

- కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
- కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

**కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని**

**గజ్వేల్, (నినాదం):** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ▸▸వివరాలు 2లో

నినాదం

మంగళవారం, ఆగస్టు 5, 2025

## స్కూటీని ఢీకొన్న లారీ

పార్వతీపురం: ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకెండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– తెలిపారు.

## రఘురామపై కానిస్టేబుల్ కేసు

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్దంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు– ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు–చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. ఈ కమిటీ– ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ– అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ–లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్టుకు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ–సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడిరచారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తా

మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చము రు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ''రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కో ల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరిం త పెంచబోతున్నాం'' అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌పై విధించిన 25 శా తం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.



## సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు–కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు– వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

**సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం**

ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు–, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు–వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లె వెలుగు, అల్టా పల్లెవెలుగు,

సిటీ– ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు–ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. డిమాండుకు తగ్గట్టు–గా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ – క్లినికల్ కోర్సులో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్యాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ– 2028–29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడిరచారు. రాష్ట్రంలోని

ప్రభుత్వ, ప్రవేటు– వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే 50శాతం పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు–, 9 నాన్ – క్లినికల్ విభాగాల్లో 30???రిజర్వేషన్ మేరకు 118 సీట్లు– ప్రభుత్వ వైద్యులకు అందుబాటు–లో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకుకేటాయించింది. 2024–25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడిరచకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ– 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు–పై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎఖీ `లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు– అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ– వెల్లడిరచింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడిరది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ– పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు.

70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు–కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ– మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ– నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ–లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ– పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్‌దే తుది నిర్ణయం

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ– నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించ లేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీతనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ– వెల్లడిరచింది.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్, (నినాదం):** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరా బాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది. హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 –ప వర్షపాతం నమోదైనట్లు– వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 –ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ–మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 –ప వర్షం కురిసినట్లు– వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ– ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణం గారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ– మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు దయల్ చేయాలని సూచించారు.

### జార్ఖండ్ మాజీ సిఎం

## శిబూసోరెన్ కన్నుమూత

నాకు సర్వం కోల్పోయినట్లుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ–కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో రaార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు– చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో రaార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడిరది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూ సోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటుబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడిరచారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు– ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది.

## తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండిరచారు. టె–క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీప్ాల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండిరచింది.

### వాట్సాప్ గవర్నెన్స్ పై

## ప్రజల్లో విస్తృత అవగాహన

పరిధిలో ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ నుండి వాట్సాప్ గవర్నెన్స్, పీ4, హర్ ఘర్ తిరంగా, తదితర కార్యక్రమాలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, 9552300009 ఫోన్ నెంబర్ ద్వారా 570 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ ను ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలలో గ్రామస్థాయిలో విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు–, ఏఎన్‌ఎంలుతదితర శాఖల ప్రభుత్వ సిబ్బంది పాల్గొనాలని, అలాగే కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలన్నారు. హర్ ఘర్ తరంగ్ కార్యక్రమంపై ప్రభుత్వం నిర్దేశిరచిన ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు., బంగారు కుటుంబాల దత్తత పై ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత పారిశ్రామికవేత్తల, ఎన్ ఆర్ ఐ లు, ఇలా అన్ని వర్గాల వారు స్వచ్చందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకునే మార్గదర్శుల జాబితాను సిద్ధంచేసి బంగారుకుటు–ంబాలకు అనుసంధానం చేయాలన్నారు. బంగారు కుటు–ంబాల దత్తత స్వచందమేనని, మార్గదర్శుల అభీష్టమే తుది నిర్ణయమని కలెక్టర్ చెప్పారు. ఆగష్టు, 15వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చేసిన ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ స్ట్రీట్ బ్రాంచ్
నెం. 5-1-743, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, తెలంగాణ-500095.
ఫోన్ నెం. 040 - 24743490/ 24741300.
ఇ-మెయిల్ ఐడి: VJBASS@BANKOFBARODA.CO.IN

**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బ్యాంక్ ఆఫ్ బరోడా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకదారు తేదీ: 12.05.2025న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేదీ: 10.05.2025 నాటికి రూ. 11,51,962/- [illegible] 28.02.2025 నుండి తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ తెలిపిన ఆస్తిని 01 ఆగస్టు, 2025న స్వాధీనం చేసుకొన్నట్లుగా దిగువ సంతకదారు రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకం ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఆ ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ స్ట్రీట్ బ్రాంచ్ వారికి రూ. 11,51,962/- [illegible] మరియు తదుపరి వడ్డీ, ఖర్చులకు లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయం విషయంలో సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నిబంధనల వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షించడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ**

రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, [illegible] సర్వే నెం. 121 లో 28.00 చ.గజాలు (300.00 చదరపు అడుగులు) [illegible] ప్లాట్ నెం. 30లో గల 80 చ.గజాల [illegible] 1269 చదరపు అడుగుల [illegible] ప్లాట్ నెం. 101 గల ఇం.నెం. 2-22-138/2 యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 31, దక్షిణం: ప్లాట్ నెం. 29, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 33. [illegible]

తేది: 31.07.2025 (అధీకృత అధికారి)
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ బరోడా

## నూతన భవనంలోకి
# కేశవ పట్నం పోలీస్ స్టేషన్

### పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను సోమవారం నూతన అద్దె భవనంలోకి మార్చినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు. కొత్త భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ, పోలీస్ స్టేషన్‌కు శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ కొత్త అద్దె భవనంలో ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మం డల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, వెంకట్, నిరంజన్, ఎస్సై లు శేఖర్ రెడ్డి, తిరుపతి తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయము: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfi nanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీ/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జావీద్ షేక్, తండ్రి అబ్దుల్ హుస్సేన్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి సఫియా షేక్ భర్త జావీద్ షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 5-10, గండిపేట, రాజేంద్రనగర్, తెలంగాణ, ఇండియా - 500086. రుణ దరఖాస్తు నెం. AP/GAJ/GAJL/A000000234 & రూ. 14,80,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 14,82,639/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-500086, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, గండిపేట మం॥, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, దర్గా ఖలీజ్ ఖాన్ వద్ద 118 చ॥గ॥ల విస్తీర్ణములో 100 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ఎ.సి.సి) గల ఆస్తి ఇంటి మున్సిపల్ నెం. 5-8 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం. 5-7, దక్షిణం: ఇం.నెం. 5-9, తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నెం. 5-6. | | |
| 2 | 1. శ్రీ ఆనంద్ కుమార్ మక్కాడ్ తండ్రి దుర్గా ప్రసాద్ ...రుణగ్రహీత. 2. శ్రీ పవన్ కుమార్ మక్కాడ్ తండ్రి దుర్గా ప్రసాద్, 3. కుమారి దీపిక మక్కాడ్ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 4-7-154/3/118, బాలాజీ హిల్స్, పాండు రంగ నగర్, రాజేంద్రనగర్, అత్తాపూర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 500048. రుణ దరఖాస్తు నెం. AP/HDB/GCBL/A000000039 & రూ. 20,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 17,07,360/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం-500048, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 360లో 125 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 118/భాగములో గల ఇంటి నెం. 4-7-154/3/118 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 118/భాగము, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: అటవీ సరిహద్దు గోడ. | | |
| 3 | 1. శ్రీమతి అంజమ్మ కెంచ భర్త మల్లేష్ ...రుణగ్రహీత. 2. శ్రీ మల్లేష్ కెంచ తండ్రి మల్లయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: పాత ఇం.నెం. 4-19, కొత్త ఇం.నెం. 6-85, వెంకట్‌రెడ్డిపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, కంసానపల్లి, ఫరూఖ్ నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, హనుమాన్ టెంపుల్ సమీపాన, హైదరాబాద్-509202. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000692 & రూ. 7,40,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 6,63,262/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509202, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, కంసానపల్లి, వెంకట్‌రెడ్డిపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద 100.72 చ॥గ॥ల విస్తీర్ణములోని పాత ఇం.నెం. 4-19, కొత్త ఇం.నెం. 6-85 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: ఖాళీ భూమి, తూర్పు: వడ్డే లక్ష్మయ్య యొక్క ఇల్లు, పడమర: కెంచ యాదయ్య ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ శ్రీను విస్లావత్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి లలిత విస్లావత్ భర్త కిషన్, 3. శ్రీ కిషన్ విస్లావత్ తండ్రి తర్య ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 3-54, మదన్‌పల్లి పాత తాండ, శంషాబాద్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా-509325. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000732 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 9,58,834/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509325, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం॥, మదన్‌పల్లి పాత తాండ గ్రా॥ వద్ద 118 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి ద్వారా కవర్ చేయబడిన 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి ఇం.నెం. 3-54, అసెస్‌మెంట్ నెం. 89 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. బాబు యొక్క ఇల్లు, దక్షిణం: వి. కిషన్ యొక్క ఇల్లు, తూర్పు: జిపి రోడ్డు మరియు ఎన్. రాములు యొక్క ఇల్లు, పడమర: వి. కిషన్ యొక్క ఇల్లు. | | |
| 5 | 1. శ్రీ గొల్లెన శ్రీనివాస్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి గంధం అనిత భర్త శ్రీనివాస్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 10-345/1, ప్లాట్ నెం. 75, రోడ్ నెం. 2, సత్యనారాయణ కాలనీ, నాగారం, కీసర మం॥, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500083. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000775 & రూ. 15,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 14,56,217/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: హైదరాబాద్-500083, మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం మున్సిపాలిటీ, గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెంలు. 89, 90, 99 మరియు 113 లలో 66.66 చ॥గ॥లు, 55.72 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 28 భాగము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 17, తూర్పు: ప్లాట్ నెం. 28 భాగము, పడమర: ప్లాట్ నెం. 27. | | |
| 6 | 1. శ్రీ కమతం శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి కె నాగరాణి భర్త శ్రీనివాస్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-98, కొత్తూర్ గ్రా॥, కందుకూర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా-501359. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000001000 & రూ. 10,20,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 10,30,617/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-501359, తెలంగాణ, మహేశ్వరంవద్ద ఎస్‌ఆర్‌ఓ రంగారెడ్డి జిల్లా, కందుకూరు మం॥, కొత్తూర్ గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద 180 చ॥గ॥లు, 900 చ॥అ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ ఇం.నెం. 3-98, అసెస్‌మెంట్ నెం. 321011900298 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటర్నల్ రోడ్డు, దక్షిణం: సిహెచ్. సత్తి బాబు యొక్క ఇల్లు, తూర్పు: ఇంటర్నల్ రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. | | |
| 7 | 1. శ్రీ నర్సింహ జోగు తండ్రి వెంకటయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి స్వప్న జోగు భర్త నర్సింహ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-33/బి, మొండిగౌరెల్లి గ్రా॥, యాచారం మం॥, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-501509. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000546 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 9,93,866/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-501509, తెలంగాణ, ఎస్‌ఆర్‌ఓ ఇబ్రహీంపట్నం పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, యాచారం మం॥, మొండిగౌరెల్లి గ్రా॥ వద్ద 166 చ॥గ॥ల విస్తీర్ణములో 900 చ॥అ॥ల ప్లిత్ ఏరియా గల ఇం.నెం. 4-33/బి ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: బి. రమేష్ యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఎన్. భారతమ్మ యొక్క ఇల్లు. | | |
| 8 | 1. శ్రీ నవీన్ కుమార్ గౌడ్ డి ...రుణగ్రహీత. 2. శ్రీమతి సుజాత డి భర్త అంజనేయులు గౌడ్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4/76, బిసి కాలనీ, నెల్లికొండి గ్రా॥, చిన్న చింతకుంట మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509409, రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000499 & రూ. 8,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 7,57,974/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509409, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, చిన్న చింతకుంట మం॥, నెల్లికొండ గ్రా॥, బ్లాక్ నెం. 4, 133.33 చ॥గ॥లు లేదా 111.48 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 4-15 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చిన్నతిలేటి రాములమ్మ యొక్క ప్లాటు, దక్షిణం: వెంకన్న గౌడ్ యొక్క ఇల్లు, తూర్పు: కుర్వ సత్తమ్మ యొక్క రోడ్డు & ఇల్లు, పడమర: ఈడిగ బుచ్చమ్మ యొక్క ప్లాటు. | | |
| 9 | 1. శ్రీ నర్సిములు సంగాయిపల్లి తండ్రి ఎల్లయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి అనిత సంగాయిపల్లి భర్త నర్సిములు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-02, పింజారి గడ్డ, చింద్రవంచ గ్రా॥, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000823 & రూ. 14,30,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 11,17,315/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509399, తెలంగాణ, నారాయణపేట జిల్లా, కొస్గి మం॥, చంద్రవంచ గ్రా॥ వద్ద సర్వే నెం. 77, మొత్తం ప్లాటు ఏరియా 300 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 249 చ॥మీ॥లు గల ఇం.నెం. 1-6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పి. వెంకటయ్య యొక్క ఖాళీ భూమి, దక్షిణం: ఎస్ఎ. నర్సిములు యొక్క ఖాళీ భూమి, తూర్పు: సర్వే నెం. 79, పడమర: జి. బండేప్ప యొక్క ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ జీవరత్నం యేర్పుల్ల తండ్రి బుచ్చన్న ...రుణగ్రహీత. 2. శ్రీమతి నాగమణి ఈర్ల భర్త జీవరత్నం ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-13, రాకొండ గ్రా॥, ధన్వాడ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509409. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000846 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 10,20,373/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తెలంగాణ-509409, మహబూబ్‌నగర్, ధన్వాడ మం॥, రాకొండ గ్రా॥, సర్వే నెం. 135/ఏ2/2, మొత్తం ప్లాట్ ఏరియా 242.0 చ॥గ॥లు నిర్మాణ ఏరియా 600 చ॥మీ॥లు గల ఇం.నెం. 5-45 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కెఎస్‌పి కెనాల్ & ప్రభుత్వ పాఠశాల, దక్షిణం: కమ్మరి సత్తన్న యొక్క ఇల్లు, తూర్పు: కె. శేఖర్ రెడ్డి యొక్క భూమి, పడమర: రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ దేపల్లి కృష్ణయ్య తండ్రి పెంటయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి అలివేల దేపల్లి భర్త కృష్ణయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-51, పోలెపల్లి గ్రా॥, జడ్చర్ల టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509301. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000001072 & రూ. 14,50,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 15,08,161/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509301, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల టౌన్, పోలేపల్లి గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 3, 225.00 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-51 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: కావలి వెంకటయ్య యొక్క ఇల్లు, తూర్పు: దేపల్లి నర్సింహులు యొక్క ఇల్లు, పడమర: జిపి రోడ్డు. | | |
| 12 | 1. శ్రీ కృష్ణ లంబాడి తండ్రి యాదగిరి ...రుణగ్రహీత. 2. శ్రీమతి బంగారమ్మ వర్గంటి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-94, కొత్తూర్, మెదక్, తెలంగాణ, ఇండియా-502336. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SCDB/A000000209 & రూ. 10,90,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 11,18,680/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-502336, తెలంగాణ, సిద్దిపేట జిల్లా, ములుగు మం॥, కొత్తూర్ గ్రా॥ వద్ద 135.52 చ॥గ॥లు, 508.68 చ॥అ॥లు మరియు ఖాళీ భూమి 79 చ॥గ॥లు గల ఆర్.సి.సి. ఇంటి నెం. 4-94/1, అసెస్‌మెంట్ నెం. 32065670087 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: లంబాడి రమేష్ యొక్క ఇల్లు, తూర్పు: సిసి రోడ్డు, పడమర: లంబాడి నర్సయ్య యొక్క ఇల్లు. | | |
| 13 | 1. శ్రీ ధరావత్ లింగ తండ్రి జగ్గు ...రుణగ్రహీత. 2. శ్రీమతి ధరావత్ నాగ లక్ష్మి భర్త లింగ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-176, మున్యనాయక్ తాండ, చీవెమ్ల, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508213. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000082 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 9,75,971/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-508213, తెలంగాణ, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం సూర్యాపేట, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సూర్యాపేట, జిల్లా పరిషత్ సూర్యాపేట, మునయ నాయక్ తాండ గ్రా॥, పిక్లా నాయక్ తాండ, చివెమ్ల గ్రా॥, మండలం సూర్యాపేట, మొత్తం ఏరియా 451 చ॥గ॥లు, మొత్తం 377 చ॥మీ॥లు గల మున్సిపల్ ఇంటి నెం. 2-176 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ధరావత్ తుల్యా యొక్క భూమి, దక్షిణం: ధరావత్ రవీందర్ యొక్క ఇల్లు, తూర్పు: సిసి రోడ్డు, పడమర: ధరావత్ సుజాత యొక్క ఇల్లు. | | |
| 14 | 1. శ్రీ పిడమర్తి మధుసూధన్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి పిడమర్తి భువనేశ్వరి, 3. శ్రీమతి పిడమర్తి వెంకటమ్మ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 3-12-3/1/3/1, రాజీవ్ నగర్, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508213. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000187 & రూ. 9,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 8,86,941/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-508213, తెలంగాణ, సూర్యాపేట, అర్బన్, సూర్యాపేట, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట, సూర్యాపేటమున్సిపల్ పరిధి క్రింద 147 చ॥గ॥లు = 122 చ॥మీ॥లు గల ఇం.నెం. 3-12-3/1/3/1గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అబ్బులయ్య యొక్క ఇల్లు, దక్షిణం: 15 అడుగుల రోడ్డు, తూర్పు: నిమ్మల యెర్రయ్య యొక్క భూమి, పడమర: చింతగంట్ల వీరమల్లు యొక్క ఇల్లు. | | |
| 15 | 1. శ్రీ మామిడి మస్తాన్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి మామిడి సునీత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-83, కోదాడ, గుడిబండ రోడ్, తెలంగాణ, ఇండియా-508206. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000225 & రూ. 11,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 10,79,897/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-508206, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ, కోదాడ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో, అధికారపరిధి జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ కోదాడ, కోదాడ రెవెన్యూ మున్సిపాలిటీ క్రింద చ॥గ॥లు 90 చ॥అ॥లు 75-252 ప్రస్తుత ఇం.నెం. 4-82/2/2/ఏగా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ ఖాసీం సాహెం యొక్క స్థలము, దక్షిణం: మామిడి సైదులు యొక్క స్థలము, తూర్పు: గుండపనేని నారాయణ రావ్ యొక్క స్థలము, పడమర: 24 అడుగుల వెడల్పు మున్సిపాలిటీ రోడ్డు. | | |
| 16 | 1. శ్రీ ధరావత్ మహేందర్ ...రుణగ్రహీత. 2. శ్రీమతి ధరావత్ స్వర్ణ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-81/1, సూర్యాపేట్, తెలంగాణ, ఇండియా-508213. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000384 & రూ. 30,00,000/-. | 03-07-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 9,50,677/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-508213, సూర్యాపేట, జిల్లా రిజిస్ట్రార్ సూర్యాపేట, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట అధికార పరిధి, సూర్యాపేట మున్సిపల్, మండల పరిషత్ సూర్యాపేట, పిల్లలమర్రి రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 196/3, ప్లాట్ నెం. 5/దక్షిణ భాగము మరియు ప్లాట్ నెం. 6 ఉత్తర భాగము, మొత్తం భూమి విస్తీర్ణము 240 చ॥గ॥లుగా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ధరావత్ స్వర్ణ యొక్క ఇంటి ప్లాట్ నెం. 5 భాగములోని ఇం.నెం. 4-81/1, దక్షిణం: శీల రామకృష్ణ యొక్క ప్లాట్ నెం. 6 దక్షిణ భాగము ఇల్లు, తూర్పు: అనంతి తిమ్మయ్య యొక్క ఖాళీ స్థలం, పడమర: 25 అడుగుల కచ్ రోడ్డు. | | |
| 17 | 1. శ్రీ దినేష్ కుమార్ ఎస్ ...రుణగ్రహీత. 2. శ్రీ ఈదన్న యన్నసోళ్ళ, 3. శ్రీమతి లక్ష్మమ్మ యల్లనోళ్ళ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 5-192, అంబేద్కర్ నగర్, మక్తాల్ టౌన్, నారాయణపేట జిల్లా, ఇండియా-509208. రుణ దరఖాస్తు నెం. AP/MHB/DVKD/A000000001 & రూ. 10,50,000/-. | 03-07-2025 | 23/07/2025 & 23-07-2025 నాటికి రూ. 17,97,688/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-509208, తెలంగాణ, నారాయణపేట, మక్తాల్ టౌన్, అంబేద్కర్ నగర్ వద్ద సర్వే నెం. 280లోని ఇం.నెం. 5-192 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 10 అడుగుల రోడ్డు & కటికె సంధిజ ఇల్లు, దక్షిణం: రోడ్డు & గొల్లపల్లి సౌరప్ప ఇల్లు, తూర్పు: సర్వే నెం. 280, పడమర: 10 అడుగుల రోడ్డు. | | |
| 18 | 1. శ్రీ సుధాకర్ శివిగారం ...రుణగ్రహీత. 2. శ్రీమతి సుకన్య శివరాల భర్త అశోక్, 3. శ్రీ అశోక్ శివరాల తండ్రి బిక్షపతి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 2-15, కందుకూర్, రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం, తెలంగాణ, ఇండియా-501509. రుణ దరఖాస్తు నెం. AP/VNS/VNSM/A000000007 & రూ. 14,00,000/-. | 03-06-2025 | 23/07/2025 & 09-07-2025 నాటికి రూ. 14,17,353/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా-501506, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ముకునూర్ గ్రా॥ వద్ద 162 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-35 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల వెడల్పు లేన్, దక్షిణం: ఎస్. పెంటయ్య యొక్క ఇల్లు, తూర్పు: 3 వెడల్పు లేన్, పడమర: ఇ. నర్సింహా రెడ్డి యొక్క వ్యవసాయ భూమి. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 05.08.2025, ప్రదేశం: తెలంగాణ, సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఇఎస్ఐసీ ఆరోగ్య క్యాంపు



**హైదరాబాద్, (నినాదం):** మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ఈఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు సంస్థ అభ్యర్థన మేరకు కార్మిక రాజ్య భీమా సంస్థ ఇఎస్ఐసీ మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ సురేష్ కుమార్ చవాన్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ ఎం రాధిక సనత్ నగర్ సహకారంతో ఉచిత ఆరోగ్య క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో పనిచేస్తూ నెలసరి ఈఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు , వారిపైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఇఎస్ఐసీ మెడికల్ కాలేజ్ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ,ఇతర సిబ్బంది హాజరై వారికి మధు మేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు,వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు మందులను అందజేశారు. ఈ విధంగా కార్మిక వర్గకు ఇఎస్ఐసీ సిబ్బంది, కార్మికులు వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆరోగ్యపరీక్ష నిర్వహణ ఎంతో ఉపయుక్తంగా ఉన్నదని ఈ సందర్భంగా ఇఎస్ఐసీ మెడికల్ కాలేజ్ డీన్ సురేష్ కుమార్ చవాన్‌కి, హాస్పటల్ సూపరింటెండెంట్ రాధికకు కార్మికుల తరపున శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ యలమంచిలి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 300మంది కార్మికులు హాజరై క్యాంపును జయప్రదం చేయడం జరిగిందని తెలిపారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగ అరెస్టు

### దొంగతోపాటు, దొంగిలించిన సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి అరెస్ట్
### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం







**కరీంనగర్ బ్యూరో (నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున నిజామాబాద్ జిల్లాకు చెందిన కమ్మరపల్లికి చెందిన టేకు చిరంజీవి (22) అనే అంతర్ జిల్లా దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని నుండి భారీ మొ త్తంలో దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలు, నగదు, దొంగ తనాలకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన టేకు చిరంజీవి (22) హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. సులువుగా డబ్బు సంపాదించాలని పగలంతా తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిపూట చోరీలకు పాల్పడుతు న్నాడు. ఇతను కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని వేర్వేరు గ్రామా ల్లో దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు.

**చోరీల వివరాలు:**
మే నెలలో నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పచ్చల నడ్కుడలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసి సుమారు 66 గ్రాముల బంగారం దొంగిలించాడు. ఈ బంగారాన్ని తన తండ్రి గంగ సాయిలు సహాయంతో నందిపేటలోని బంగారు నరసయ్య అనే వ్యక్తికి విక్రయించాడు. జూన్‌లో కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో ఒక ఇంట్లో పావు తులం బంగారు గొలుసు, 4 తులాల వెండి గొలుసులు, రూ. 5 వేల నగదు చోరీ చేశాడు.
**జూన్ 30న:** రామడుగు మండలం, శానగర్ గ్రామంలో 5 తులాల బంగారు హారం దొంగిలించాడు.
**జూలై 16న:** మానకొండూరు మండలం, గంగిపల్లిలో తులం బంగారు చైన్, 6 తులాల వెండి రూ. 30 వేల నగదు దొంగిలించాడు.
**జూలై 22న:** తిమ్మాపూర్ మండలం, పోరండలో ఏకంగా మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి సుమారు 2.75 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 1,65000 నగదు దొంగిలించాడు.
**జూలై 23న:** చిగురుమామిడి మండలం, బొమ్మనపల్లిలో ఒక బంగారు షాపుతో సహా మూడు చోట్ల దొంగతనం చేసి సుమారు 5.5 తులాల బంగారం, 90 తులాల వెండి చోరీ చేశాడు.
**జూలై 24న:** గన్నేరువరం మండలం, చీమలకుంటపల్లిలో 3 తులాల బంగారం, 25 తులాల వెండి చోరీ చేశాడు.

**కొనుగోలు చేసిన వ్యక్తి అరెస్ట్:**
చిరంజీవి నుంచి దొంగసొత్తు కొనుగోలు చేసిన, నిజామాబాద్ జిలా నందిపేట మండల కేంద్రంలో బంగారు షాపు యజమాని బంగారు నరసయ్య (44)ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**
పోలీసులు నిందితుల నుండి మొత్తం 18 తులాల బంగారం, 164 తులాల వెండి, రూ. లక్ష నగదు, ఒక మొబైల్ ఫోన్, దొంగతనాలకు ఉపయోగించిన మారుతి ఫ్రాంక్స కారు స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో దొంగతనాల నివారణకు పోలీసులు నిఘా పెంచుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో క షి చేసిన ఏసిపి వెంకటస్వామి, సిసిఎస్ ఏసిపి జాన్ నర్సింహులు, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, సిసిఎస్. ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ నరేష్, జైపాల్ , సీసీఎస్ కానిస్టేబుళ్లు రాజశేఖర్ , వేణుగోపాల్, అనిల్, అవినాష్‌లను కమిషనర్ అభినందించారు.

# గిరిజన తండాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**జగిత్యాల (ప్రతినిధి, ఆగస్టు 4( నినాదం) :** జగిత్యాల జిల్లా పరిధిలోని గిరిజన తండాలలో కొనసాగుతున్న వివిధ పనులను వేగ వంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంభంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. గిరిజన తండాల్లోని, గ్రామాల్లోని సిసి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలన్నారు. అలాగే గిరిజన హాస్టల్స్ లో చేపట్టిన వివిధ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మిగిలిపోయిన పనులపై తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, డి. సి. సంపత్ తోపాటు ఎంపిడివోలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### హాకీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





**నిజామాబాద్ ప్రతినిధి, ఆగష్టు 04(నినాదం) :** క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొం దుతుందని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ట్రాన్స్ కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్న మెంట్ బ్రిడ్జ్ ఛాంపియన్షిప్ కార్యక్ర మానికి ముఖ్య అతిదిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, హాజరై క్రీడాలను ప్రారంభించారు.ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తరం సీపీ మాట్లాడుతూ క్రీడలతో మాన సిక ఒత్తిడిని దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు వినియోగదా రుల తో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం. వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన మీకు ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు.. ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న ట్రాన్స్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఇలాంటి క్రీడల వల్ల ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, దీంతో సౌభ్రతత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా విద్యుత్ ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ వహించారు, ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శిస్తూ మన ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ ల పర్యవేక్షణ లో జరుగుతయాన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంపీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### రాష్ట్ర మైనార్టీస్ కమీషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను సందర్శించారు. ముందుగా జీజీహెచ్ ఆసుపత్రిలో సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అంది స్తున్న వైద్య సేవల గురించి. చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఆసుప త్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు. అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు. వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్ కు మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు, వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్, మెడికల్ కాలేజీల పనితీరు, నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డాక్టర్లు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**11న జిల్లాలో 19ఏళ్ల లోపు ఉన్న పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలు వేయాలి**

**మిస్ అయ్యే పిల్లలకు 18న మాత్రలు వేయాలి**

**నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై కలెక్టర్ సమీక్ష**




**ఖమ్మం, ఆగస్టు04(నినాదం):** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు. విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో దప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ,లి జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భం గా మందులు వేయాలన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ప్రారంభించిన సీపీ




**ముదిగొండ, ఆగస్టు 04 (నినాదం):** నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్ గా పనిచేస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను (ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనాలు, ఇతర ఆధారాలు) సేకరించి, ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, డాక్టర్ వి. నాగలక్ష్మి (శాస్త్రీయ అధికారి) కె. సుధాకర్ (శాస్త్రీయ అధికారి)కె. నరసింహ (అసిస్టెంట్ డైరెక్టర్)ఆర్ ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగులుమీరా, పాల్గొన్నారు.

## అటవీ భూములో బోరు బావులకు అనుమతులు ఇవ్వండి

**గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు, బానోతు నాగేశ్వరరావు**

**అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి, డేవిడ్ రాజుకి వినతి**



**ఖమ్మం, ఆగస్టు 04(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా రైతులు పోడు భూములను నమ్ముకుని ఉద్యాన పంటలతోపాటు వ్యవసాయ పంటలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో అటవీ శాఖ హక్కు పత్రాలు పొంది భూములను సాగు చేస్తున్నారు. నీటి సౌకర్యం కోసం బోరుబావులకు అనుమతి కొరకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారికి దరఖాస్తు చేసుకుంటారు. అధికారులు త్వరగా దరఖాస్తులను పరిశీలించి అనుమతి ఇవ్వాలని, తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు,బానోతు నాగేశ్వరరావు సోమవారం కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మంగ్య తండా ఎన్ వి బంజారా, రజబ్ అలీ నగర్, రైతులు దరఖాస్తు చేసుకున్నారనీ. వారికి అనుమతులు ఇవ్వలేదని ప్రాజెక్ట్ అధికారికి గుర్తు చేశారు. దరఖాస్తులను 15 రోజుల్లోగా పరిశీలించి వెంటనే అనుమతి ఇస్తానని ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చారు. పోడు భూముల విషయంలో రైతులకు అన్ని విధాల సౌకర్యాలు చేయాలన్నారు.

## మణుగూరు ప్రభుత్వ వైద్యశాలలో కలెక్టర్ రక్తదానం



**మణుగూరు, ఆగస్టు 4 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వైద్యశాలలో ఉన్న బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా వైద్యశాలలో పర్యటించి వైద్యులతో ముచ్చటించి వైద్య సేవలు పొందుతున్న రోగులను స్వయంగా వెళ్లి కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశాలలో బ్లడ్ బ్యాంకులో కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా బ్లడ్ బ్యాంకులో తన బ్లడ్ ను రోగులకు డొనేట్ చేయాలని సూచించారు. మొట్టమొదటిసారిగా బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్కు వైద్య సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే పేదల పట్ల దయ ప్రేమ కరుణతో నిత్యం వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. నిరుపేద ప్రజలు కార్పొరేట్ హాస్పటల్ కి వెళ్లలేక ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు వారే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందేందుకు వస్తారని వారిని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. వైద్యశాలకు వచ్చే రోగులు ఎంతో ఆవేదనతో అనేక సమస్యలతో బాధపడుతూ వైద్యశాలలకి వచ్చే రోగులను చిరునవ్వుతో పలకరించి వారు బాగోవులు పరిశీలించాలని వైద్యులకు సూచించారు. అలాగే వైద్యశాలను ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది కూడా సహకరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో అందించే వైద్యం ప్రైవేటు వైద్యశాలలో కంటే మెరుగ్గా ఉండాలని అప్పుడే ప్రభుత్వ వైద్యశాల మీద ప్రజలకు ఒక నమ్మకం కలుగుతుందని ఆయన అన్నారు. వైద్యశాలలో వైద్యులు కానీ మిగతా సిబ్బంది కానీ ప్రతి ఒక్కరూ రోగులు పట్ల దయతో ప్రేమతో వ్యవహరించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై మరియు డాక్టర్స్ పై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడబోమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీఓ వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది డాక్టర్లు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి





**ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు ఆగస్టు 4 (నినాదం):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని పినపాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్పష్టం చేశారు. సోమవారం మణుగూరులో హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు స్థానా లను అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఆయన సూచించారు. గెలుపే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తను రాబోవు కాలంలో మంచి గుర్తింపు ఇచ్చి సత్కరించే ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుహామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసే దిశగా ప్రవర్తిస్తున్న విషయాన్ని ప్రజలు దృష్టికి తీసుకొని వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పార్టీ కార్యకర్తల దృష్టిలోకి తీసుకొని వెళ్లి గడపగడపకు ప్రచారం చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతీ కార్యకర్త పిడికిలి బిగించి ఎదురు ఉండి పోరాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పై ఆరోపణలు వాస్తవం కాదనే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతి కార్యకర్తపై కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులు బనాయిస్తుందని దీనిని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి మాటలు గారడితో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని దీనిపై కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు రైతులకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇదే విషయాన్ని రైతుల దృష్టికి తీసుకొని వెళ్లాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు కార్యకర్తలను ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆయన సూచించారు. స్థానిక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రజాపాలన్ని వదిలేసి కమిషన్ పాలన మీద నియోజకవర్గంలో తిరుగుతూ గెలిపించిన ప్రజానీకాన్ని గాలికి వదిలేసి గాలి మోటర్లు మీద తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మొండి పాలనను ప్రజలకు తెలియజేయాలని అలాగే ప్రజలకు ఉన్న పాలక ప్రభుత్వంపై అనుమానాలను కూడా కార్యకర్తలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి

**భూ బాధితుడు అలవాల కృష్ణయ్య**




**ఖమ్మం, ఆగస్టు 4 (నినాదం):** అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అలవాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుళ్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు. ఈ సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ భూపతిరెడ్డి ని ఇందల వాయి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసారు. అనంతరం గ్రామ సమస్యలపై గ్రామ అభివృద్ధి వారిని తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామస్తులు వివిధ కులాల పెద్దమనుషులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయండి**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 4(నినాదం) :** నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 18 నెలలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కల ఇందిరమ్మ ఇల్లు ను, ఉచిత రేషన్ కార్డులు, నిరుపేదలకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆకుల శ్రీనివాస్, సంజయ్ గౌడ్, గురిజాల అక్షయ్ ,డాక్టర్ సురేష్,ఎండీ రఫిక్ ,లక్ష్మణ్, సంతోష్, పి.రవి ,ఆకుల రవి, ఆకుల ప్రవీణ్, మిద్దెల నరేష్, శ్రీకాంత్, మల్లేష్ ముమ్మిడి సతీష్, కలిగొట్ట లక్ష్మణ్, జీవరత్నం,సోలమన్, శ్రీకాంత్,రమేష్, ముక్కిర సాయిలు, సంపంగి రమేష్, మొగలి లక్ష్మణ్,బండ ప్రభాకర్, ఆకుల సుధాకర్,మెదేలా మహేందర్, బట్టుమహిపాల్, మోహన్ నాయక్, కాశీరాం, నిమాల సతీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్, కిషోర్ గౌడ్, గౌసుద్దీన్, ఎల్లయ్య, ఆకుల జగన్, ఇషాక్, కేతావత్ రామ్ సింగ్, సీతారాం సిరికొండ యువజన ఉపాధ్యక్షులు జీవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌డీలర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తలు

**నూతన కమిటీఎన్నికల కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్, బానోత్ వెంకన్న**



**ఖమ్మం, ఆగస్టు 04(నినాదం):** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నిక్కచ్చితమైన సమన్వయకర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లను ఉద్దేశించి తెలిపారు. కామేపల్లి మండలం రేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోతు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భూక్యా శంకర్, అధ్యక్షులుగా భూక్యాకుమార్, ప్రధాన కార్యదర్శి కిన్నెర రవి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత పది సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని,ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు నేడురేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు. ఇకపోతే రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి ఒక ఆత్మ గౌరవం లాంటిదని, దీనివలన ఆ కుటుంబానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ లాంటి బహుళ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది అజ్మీర రవీందర్ గా ఎన్నుకోబడ్డారు. తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీని సత్కరించుకున్నారు.

## ఐ.సి.ఏం.ఆర్. సెంట్రల్ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ శిక్షణ




**ఖమ్మం, ఆగస్టు 04(నినాదం):** ఐ.సి.ఎం.ఆర్. ( ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీం సర్వేయర్లు (విద్యార్థులు ) జిల్లాలో 60 రోజుల ఫీల్డ్ సర్వే కోసం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేయగా వారికి అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డా. రామారావు, మరియు కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి డా. వెంకటరమణ ఈరోజు శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. 60 రోజుల ఫీల్డ్ లెవల్ అవేర్నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా ఈరోజు స్ఫూర్తి కాన్ఫెరెన్స్ హాలులో కమ్యూనిటీ సర్వేలో విద్యార్థులు ఎన్.సి.డి. ( నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్) లో హైపర్ టెన్షన్(హెచ్.టి.ఎన్) మధుమేహం (డి.ఎం) వ్యాధులకు సంబంధించి డా.స్వాతి, ప్రాజెక్ట్ సైంటిస్ట్, డాక్టర్ రోహిత్, గగ్రా ప్రాజెక్ట్ శాస్త్రవేత్త, శిక్షణ పొందిన ఈ ఇద్దరు రాష్ట్రస్థాయి శిక్షకులు సర్వేయర్లకు ( ఐ.సి.ఎం.ఆర్. సెంట్రల్ విద్యార్థులు ) శిక్షణ ఇచ్చారు. సర్వే ఆగస్టు 8 నుండి రెండు లేదా మూడు నెలల వరకు జిల్లాలో అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా హైపర్ టెన్షన్ మరియు మధుమేహ వ్యాధి గ్రస్థులు ప్రభత్వం అందించిన వైద్యం పొందిన వారి నుండి సమాచారాన్ని సేకరిస్తారు. రోగుల వైద్య పొందిన తర్వాత వారి వ్యాధి ప్రస్తుత పరిస్థితి, తీవ్రత, జీవన విధానం, మందుల వాడకం మొదలైన అంశాల మీద సర్వే నిర్వహించనున్నారు. సర్వే వారి ఆక్షన్ ప్లాన్ ప్రకారం 2 లేదా 3 నెలల వరకు కొనసాగవచ్చు. జిల్లా నుండి ప్రాజెక్ట్ క్వాలిటీ సూపర్‌వైజర్ మాలతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే కొండబాల

**ఖమ్మం, ఆగస్టు 04(నినాదం):** మాజీ ఎమ్మెల్యే, జిల్లా బి.ఆర్.ఎస్ నాయకుడు కొండబాల కోటేశ్వరరావు సోమవారం పి సి సి కార్యాలయంలో కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు( ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ,డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు బిఆర్ఎస్ ముఖ్య నేత మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ,మాజీ సర్పంచ్లు, ఎంపిటీసీలు దాదాపు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపిసిసి చీఫ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

**ఒక పరిశ్రమ వేస్ట్.. మరో పరిశ్రమకు ముడిసరుకు**
**విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యం**
**అభివృద్ధి సూచికలపై సీఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి, ఆగస్ట్4(నినాదం):** ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమికి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు-కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు- వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం శుభవార్త..

**బార్లలో 10శాతం షాపులు కేటాయింపు**



**అమరావతి, ఆగస్ట్4(నినాదం):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బార్లలో 10శాతం దుకాణాలను కల్లుగీత కార్మికులకు కేటాయించాలని నిర్ణయించింది. కేటాయింపుల్లో భాగంగా మొత్తం 840 బార్లు ఉంటే.. కల్లుగీత కార్మికులకు 84 కేటాయించారు. అంతేకాదు.. ఇప్పటికే మద్యం దుకాణాల్లో 10శాతం కేటాయించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. కొత్త బార్ పాలసీపై ఎక్సైజ్‌శాఖ కసరత్తు తుది దశకు చేరింది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు కూడా లాటరీ విధానంలోనే లైసెన్సులు ఇవ్వాలని దాదాపు నిర్ణయానికి వచ్చింది. జగన్ హయాంలో వేలం విధానంలో బార్లకు లైసెన్సులు కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత బార్లకు యథావిధిగా లైసెన్సులు పొడిగించి.. కొత్త వాటికి మాత్రం లాటరీ నిర్వహించాలని వ్యాపారులు కోరినా.. మొత్తం బార్లకు కొత్తగానే లైసెన్సులు జారీచేయాలని ఎక్సైజ్‌శాఖ నిర్ణయించింది.

# రఘురామపై కానిస్టేబుల్ కేసు

**ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ**
**అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా**



**న్యూఢిల్లీ, ఆగస్ట్4(నినాదం):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్ధంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు- ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## వెంకటేశ్ నాయుడు ఎవరో నాకు తెలియదు

**బీసీ జనార్ధన్ రెడ్డి**



**అమరావతి, ఆగస్ట్4(నినాదం):** లిక్కర్ కేసు నిందితుడు వెంకటేశ్ నాయుడు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారారు. లిక్కర్ కేసులో ముడుపులు తరలించారనే ఆరోపణలు అంశం, సినీ, రాజకీయ ప్రముఖులతో దిగిన ఫొటోలు వైరల్ కావడం మరో సంచలనంగా మారింది. దీంతో లిక్కర్ కేసులో ఆయన ఫొటోలు దిగిన వాళ్లకు కూడా సంబంధాలున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే టీడీపీ నేతలతో దిగిన ఫొటోలు సైతం సోషల్ మీడియాలో తాజాగా దర్శనమిచ్చాయి. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనుచరులతోనూ వెంకటేశ్ నాయుడు దిగిన ఫొటోలు వైరల్‌గా మారాయి. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పలు పార్టీలకు సంబంధించిన నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పందించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన వెంకటేశ్ నాయుడు తనకు తెలియదన్నారు. ఏదో సందర్భంలో టీడీపీ నేతలతో ఫొటో దిగి ఉండొచ్చన్నారు. ఫొటో సమస్య కాదని.. నోట్ల కట్టలతో దొరకడం సమస్య అని చెప్పారు. జగన్ కేబినెట్‌లోని వాళ్లంతా జైలులో ఉన్నారని మంత్రి జనార్ధన్‌రెడ్డి విమర్శించారు.

## నేను నవ్వినందుకు కేసు పెట్టారు



**నెల్లూరు, ఆగస్ట్4(నినాదం):** నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ విచారణ ముగిసింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డికు మద్దతు తెలిపేందుకు నాపై కేసు పెట్టారు.ప్రసన్న కుమార్‌తో కలిసి నన్ను ఏ2గా చేర్చారు. నేను నవ్వినందుకు కేసు పెట్టారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను. కూటమి ప్రభుత్వంలో వేదిక మీద నవ్విన నాయకుల మీద కేసులు పెట్టే పరిస్థితులు వచ్చాయి. నవ్విన తప్పే అంటే ఇక ఏమి చేయాలి?. కూటమి నేతలు ఏ స్థాయికి దిగజారి పోయారో తెలుస్తోంది. 36 ప్రశ్నలు అడిగారు, 10 నిమిషాల్లో సమాధానం రాసి ఇచ్చాను. నన్ను ఆరు గంటలు కూర్చోబెట్టారు, విచారణ చేశారు. బీసీ నాయకులను కూటమి ప్రభుత్వం కక్ష్య సాధిస్తోంది'అని ఆరోపించారు. కాగా,కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్య కొనసాగుతోంది. అనిల్ కుమార్‌పై వేమిరెడ్డి ప్రశాంతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్.. నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.

## పరవాడ ఫార్మాసిటీలో గ్యాస్ లీక్..


**ఐదుగురికి అస్వస్థత**




**పరవాడ, ఆగస్ట్4(నినాదం):** అనకాపల్లి జిల్లాలోని పరవాడ ఫార్మాసిటీలో ప్రమాదం చోటు చేసుకుంది. లూపిన్ ఫార్మా కంపెనీలో గ్యాస్ లీకైంది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కార్మికుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. కాగా,ప్రమాదంలో లూపిన్ ఫార్మా యాజమాన్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం తెల్లవారు జామున 4.00గంటలకు ప్రమాదం జరిగింది. అయితే ఈ ప్రమాదాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచింది. ప్రమాదంలో అస్వస్థతకు గురైన వారిలో సాయి షిఫ్ట్ ఇంచార్జ్, గణేష్ కెమిస్ట్, రాఘవేంద్ర, నాయుడులను షీలా నగర్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో నలుగురు చికిత్స పొందుతున్నారు. మిగిలిన ఇద్దరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

**ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా**
**భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్**



**తిరుమల, ఆగస్ట్4(నినాదం):** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం




**అమరావతి, ఆగస్ట్4(నినాదం):** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# బల్లికురవ గ్రానైట్ ప్రమాదంపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**బాపట్ల, ఆగస్ట్4(నినాదం):** బల్లికురవ మండలం కొనిదెనలోని సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో ఆదివారం ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల సంఖ్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలంలో గాయపడిన వారిని వైద్య సహాయం కోసం సత్యకృష్ణ గ్రానైట్ సిబ్బంది హాస్పిటల్‌కి తరలించడంతోపాటు, సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో శవ పంచనామా జరగకుండానే మృతి చెందిన కార్మికుల మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి తొలగించి, గ్రానైట్ సంస్థకు చెందిన టిప్పర్‌లో తరలించే ప్రయత్నం జరిగింది. మృతదేహాలను టిప్పర్‌లో తరలిస్తున్న దృశ్యాలను గమనిస్తే ఏ ఒక్క ప్రభుత్వ అధికారి ఆ సమయంలో ఉన్న దాఖలాలు లేవు. బల్లికురవ తహసిల్దార్, వీఆర్వో, బల్లికురవ ఎస్సై, సంతమాగులూరు సీఐ సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన పరిణామాలు పరిశీలిస్తే మొత్తం వ్యవహారం పూర్తిగా సత్య కృష్ణ గ్రానైట్స్ యాజమాన్యం కనుసన్నలలో జరిగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల తర్వాత జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడే వరకు జరిగిన ప్రమాదం తాలూకు విషయాలు బహిర్గతం కాలేదు. రెవెన్యూ పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వచ్చిన తరువాత కూడా రెండు గంటలకు పైగా మధ్యాహ్నం 12 గంటల వరకు కార్మికుల మృతదేహాలు టిప్పర్ లోనే సంఘటనా స్థలంలోనే ఉన్నాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంఘటనా స్థలంలో మీడియాతో మాట్లాడుతూ మొత్తం తొమ్మిది మంది కార్మికులు ప్రమాదం జరిగిన సమయంలో ఉన్నారని ప్రకటించగా, రెవెన్యూ అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్న ప్రకారం ఆరు మంది కార్మికులు మృతి చెందగా ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారని ప్రకటించారు. అసలు ప్రమాద సమయంలో ఉన్న కార్మికులు ఎంతమంది? మరణించింది ఎంతమంది? గాయపడింది ఎంతమంది? ఈ విషయమై ప్రభుత్వ యంత్రాంగానికి స్పష్టత లేదని పోలీసు, రెవెన్యూ శాఖల పరస్పర విరుద్ధ ప్రకటనల ద్వారా రుజువు అయింది. స్థానికులు చెబుతున్న ప్రకారం, ఆదివారం ఉదయం పనిచేస్తున్నది 20 మంది కార్మికులు కాగా, మొత్తం మరణించినా కార్మికుల సంఖ్య 16 మంది అని తెలుస్తోంది. మృతదేహాలను గ్రానైట్ సంస్థకు చెందిన టిప్పర్ లలో వినుకొండకు కూడా తరలించినట్టు తెలుస్తోంది. మరో 10 మృతదేహాలను మాయం చేశారనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

**మృతదేహాలు మాయం సర్వసాధారణం**

గ్రానైట్ క్వారీలలో జరిగే ప్రమాదాలలో మరణించిన కార్మికుల మృతదేహాలను మాయం చేయటం అక్కడ సర్వసాధారణమైన విషయం. ఇలాంటి ఘటనలు వెలుగులోకి రాకుండా ఎన్నో మరుగున పడిపోయాయి. గతంలో నాగరాజుపల్లిలో మరొక క్వారీలో ముగ్గురు వలస కార్మికులు మరణించింది కూడా ఆదివారం కావటం గమనించాల్సిన విషయం. అప్పుడు కూడా మృతదేహాలను అధికారులతో సంబంధం లేకుండా మార్టూరు ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. జూన్ 10వ తేదీన మార్టూరుకు చెందిన శాంతి గ్రానైట్ కంపెనీలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం కేసు కూడా నమోదు చేయకుండా అధికారులను ప్రలోభ పెట్టి మభ్యపెట్టారు. మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మీడియా విడుదల చేసిన ప్రెస్ నోట్లో కనీసం మృతుడి పేరు కూడా నమోదు చేయలేదంటే, అధికార యంత్రాంగంపై గ్రానైట్ యాజమాన్యం ఏ స్థాయిలో పట్టు సాధించిందో అర్థమవుతుంది. గ్రానైట్ యాజమాన్యం ఇంత దుర్మార్గంగా, అమానవీయంగా వ్యవహరించడానికి ప్రధాన కారణం ప్రమాదాల్లో మరణిస్తున్న వారు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు కావడమే. గ్రానైట్ యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ కార్మికుల మృతిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయకుండా బల్లికురవ పోలీస్ స్టేషన్ నందు ప్రమాదం జరిగినట్లు FIR NO.82/2025 U/s 106(1), 125 (a) BNS Act ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. సత్య కృష్ణ గ్రానైట్ ప్రమాదం గురించి మీడియా ప్రతినిధులు స్థానిక కార్మికులను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసినప్పుడు, క్వారీలో పని చేస్తున్న వలస కార్మికులు ఎటువంటి సమాచారం తెలుపక పోగా, యజమానుల బెదిరింపు లతో సొంత ఊరికి ప్రయాణమయ్యారు. క్వారీ యజ మాని, మేనేజర్ ఘటన అనంతరం అజ్ఞాతంలోకి వెళ్ళిపయారు.

**కలెక్టర్ ప్రకటనపై పలు అనుమానాలు:**

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాదంపై సమగ్రంగా విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడంతో మైనింగ్ అధికారుల వేదిక పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని చెబుతూనే, వర్షం వలననే ప్రమాదం జరిగిందనీ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఏకపక్షంగా ప్రకటన చేయడం మరణించిన కార్మికులకు అన్యాయం చేయడమేనని బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించి సెలవు దినాలలో కూడా పని చేయిస్తున్న సత్య కృష్ణ గ్రానైట్ యాజమాన్యాన్ని జిల్లా యంత్రాంగం కాపాడే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సత్య కృష్ణ గ్రానైట్ యాజమాన్యం అడ్డగోలుగా చేస్తున్న మైనింగ్ మీద, చట్టాల ఉల్లంఘన మీద, కార్మికుల రక్షణ కొరకు యాజమాన్యం చేపట్టిన చర్యల మీద, మైనింగ్ అధికారుల పర్యవేక్షణ మీద సమగ్రంగా విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సెంట్రల్ విజిలెన్స్, ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదులు**

బల్లికురవ ఘటనపై జరుగుతున్న విచారణలో జిల్లా అధికార యంత్రాంగాన్ని దూరంగా వుంచి ఘటనపై జ్యుడిషియల్ విచారణ లేదా హై లెవెల్ కమిటీ నియమించి గ్రానైట్ పరిశ్రమ మైనింగ్ లో మానవ హక్కుల ఉల్లంఘనపై, మైనింగ్, రెవిన్యూ, పంచాయితీ రాజ్, పోలీస్ శాఖల అధికారుల బాధ్యతారాహిత్యం మీద సమగ్రంగా విచారణ జరిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలంటూ జిల్లాలోని ఒక సీనియర్ జర్నలిస్ట్ సోమవారం చేసిన ఫిర్యాదులపై సెంట్రల్ విజిలెన్స్ ఫిర్యాదు నం.119433/2025, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు డైరీ నెం.18573/2025 నమోదు అయ్యాయి.

# ఈ ఎన్నిక పులివెందుల, చంద్రబాబు నీచత్వానికి మధ్య పోటీ

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**వైఎస్సార్ జిల్లా, ఆగస్ట్4(నినాదం):** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం అందరూ ఆసక్తిగా చూస్తున్నారన్నారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. 1978లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడ రాజకీయాలు ప్రారంభించారని, అప్పటి నుంచీ ఏ ఎన్నికలో కూడా వారి కుటుంబం ఓడిపోలేదని తెలిపారు. పులివెందుల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ నియోజకవర్గాన్ని వాళ్ళు సొంత ఇల్లులా చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ నియోజవర్గంలో జరగని అభివృద్ధి ఇక్కడ జరిగిందని తెలిపారు. ఇప్పుడు జరిగేది 12 నెలల పదవి కలిగిన ఒక చిన్న మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక అని శివప్రసాద్ రెడ్డి :న్నారు. గత జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి అకాల మరణం తర్వాత ఈ ఉప ఎన్నిక జరుగుతోందని అన్నారు. సాధారణంగా పదవిలో మరణిస్తే మళ్ళీ సానుభూతితో వాళ్ళకే వదిలేసే వాళ్ళు కానీ ఇప్పుడు ఆ చిన్న ఎన్నిక కోసం టిడీపీ పోటీకి దిగిందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా టీడీపీ పోటీ చేయాలి కానీ పోలీసులను నమ్ముకుని వారు పోటీలో దిగుతున్నారని మండిపడ్డారు. ఆయన ఇంకా మాట్లాడుతూ...' ఇక్కడ మీ బలం నామమాత్రమే అని మీకూ తెలుసు. ఈ మండలంలో 10,600 ఓట్లు ఉంటే గత 2024లో 3400 ఓట్ల మెజారిటీ వచ్చింది. అయినా మీరు దంబికాలు పోతున్నారంటే మీరు ప్రజల్ని నమ్మి పోటీకి దిగలేదు. మేము ప్రజల్ని నమ్మి పోటీకి దిగాం. పులివెందుల ప్రజలు విశ్వాసానికి మారు పేరు. ప్రతిసారి వారు వైఎస్ కుటుంబ గౌరవాన్ని పెంచుతున్నారు. కానీ టీడీపీ డబ్బు, పోలీస్‌ను నమ్మి ఎన్నికల్లో దిగుతున్నారు. ఇప్పుడు పులివెందులలో నాయకులను కొనడానికి వ్యాపారం చేస్తున్నారు. కోట్లు ఖర్చు పెట్టి నాయకులను కొనేందుకు లావాదేవీలు చేస్తున్నారు. పోలింగ్ దగ్గర పడే కొద్దీ అక్రమ కేసులు, బైండోవర్‌ల పేరుతో పోలీస్‌లను వినియోగిస్తారు. స్వచ్ఛంగా ఫ్రీ పోలింగ్ జరిగితే 4 వేలకు పైగా వైఎస్సార్‌సీపీకి మెజారిటీ వస్తుంది. వైఎస్ జగన్‌ను ఓడించాం అని జబ్బలు చరుచికోవడానికి తాపత్రయం పడుతున్నారుకానీ అది మీ వల్ల కాదు...ఈ పులివెందుల ప్రజలు చాలా తెలివైన వారు. ఈ ఎన్నిక పులివెందులకు, చంద్రబాబు నీచత్వానికి మధ్య పోటీ. ఏదో విధంగా జగన్‌కు అవమానం చేయాలని చంద్రబాబు ఆడుతున్న నీచ క్రీడ ఇది. అయినా పులివెందులే గెలుస్తుంది. పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేయాలి. అప్పుడే రేషన్ డీలర్లపై వేదింపులు ప్రారంభం అయ్యాయి. కాంట్రాక్టర్లకు బిల్లుల ఏర చూపుతున్నారు. నిజంగా మీది మంచి పాలన అయితే ప్రజల్లోకి వెళ్ళి చెప్పండి. మీరు చేసింది శూన్యం కాబట్టి ధనం, పోలీసులను నమ్ముకుని పోటీకి దిగారు. మీరెన్ని చేసినా మేము శ్వాస వదిలే వరకు వైఎస్సార్‌సీపీ జెండా వీడేది లేదు' అని పేర్కొన్నారు.

## స్కూటీని ఢీకొన్న లారీ

**ముగ్గురు విద్యార్థుల దుర్మరణం**



**పార్వతీపురం, ఆగస్ట్4(నినాదం):** ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సవిరీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్నే కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించే దుకు బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకునేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్ధంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తమ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం మొదలు పెట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాళ బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇష్టమైతే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే స్పీకర్ అధికారాల్లో జోక్యం చేసుకోవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిష్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికి పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవాల్సిన స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకుంటే పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభల-న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తకుండా నిర్ణయాలు తీసుకోవాలంటే స్పీకర్లకు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులూ ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక, ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం-కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకున్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున ఆయన వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తర్వాత అదే పద్ధతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావాల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్ధంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్ధంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.



# గిరిజన హక్కుల కోసం పోరాడిననేత శిబూ సోరేన్





**రాంచి,(నినాదం):** శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ::) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది. శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు– కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008–2009, 2009–2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004–2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎం పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సోరెన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు. 1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పంగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి.. వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ– చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శిబుసోరెన్‌మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్ని రోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2-11 2005, ఆగస్టు 27 (2008) – జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) – మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ–1 హయాంలో 2004–2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయినే తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులోనిర్దోషిగా విడుదలయ్యాడు.ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్‌ను నిర్దోషిగా తేల్చింది. జూన్ 2007లో సోరెన్‌ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది.అయితే ఈదాడిలో ఆయన తప్పించు కున్నారు. ఆయన రాజకీయ జీవి తంలో అస్థిర తలు ఉన్నప్పటికీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్య క్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమా రుడు హేమంత్ సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్య క్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.

# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరేన్ కన్నుమూత

## ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్

### సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ



**రాంచి,(నినాదం):** ఝూర్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝూర్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణిపేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీకి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝూర్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు– చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరా ట ఫలితంగా 2000లో ఝూర్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమం త్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ..ఒక్కసారి కూడా పూరికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మో హన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే ఢిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటుంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు– ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

# శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం



**హైదరాబాద్,(నినాదం):** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించిందన్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు.'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరి జన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయా ధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగిం పును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోర గోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రో త్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలం గాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను.శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు

## ఫెడరల్ స్ఫూర్తికి లోటు

తెలంగాణ ఏర్పాటులో


### ఆయన తోడ్పాటు మరువలేనిది

శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్,(నినాదం):** జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయా లకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజా నికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలం గాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకు న్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావంమర్చిపోలేనిదని చెప్పారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమా నికి అండగా నిలిచారని కేసీఆర్ తనకృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్య మ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వా మిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు– కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసివారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# తెలుగుజాతికి వెలుగు చూపిన దివ్యజ్యోతి వెంకట కృష్ణారావు"



తెలుగు ప్రజల మధ్య నిస్వార్థత, నిష్కల్మషత, నిబద్ధత అనే మూడింటి సమ్మేళనంగా వెలిగిన మహా వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు. రాజకీయ నాయకుడిగా, సాంస్కృతిక చైతన్యంగా, భాషా సేవకుడిగా, మానవతా దృక్పథంతో జీవించిన వ్యక్తిత్వం అత్యంత విలక్షణమైనది. కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలంలోని మోదుమూడి గ్రామంలో 1926 ఆగస్టు 4న జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సత్యం, ధర్మం, విద్య, సేవ అనే గుణాల ప్రభావంతో నిర్మాణమైన కుటుంబంలో పెరిగారు. తండ్రి మండలి వెంకట సుబ్బయ్య గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేయడం వల్ల విద్యతోపాటు సేవా భావన పట్ల గాఢమైన అభిరుచి పెరిగింది. గ్రామీణ వాతావరణంలో బాల్యం గడిపిన ఆయన చిన్నతనంలోనే తెలుగు భాషపై, సాహిత్యంపై, నాటక కళలపై మక్కువ పెంచుకున్నారు. ప్రాథమిక విద్య తరువాత గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఎ. ఆనర్స్ (తెలుగు)లో పట్టా సాధించారు. విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక భావజాలంతో సాహిత్య విమర్శ, నాటకరంగం, ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు.

స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయరంగంలోఅడుగుపెట్టి యువనాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పదవుల కోసం కాక, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ఆ రాజకీయాన్ని ఓ మార్గంగా మార్చుకున్నారు. 1962, 1967, 1972, 1978 సంవత్సరాలలో వరుసగా 4సార్లు అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఆయన ప్రజాదరణకు నిదర్శనం. నిస్వార్థ నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అపారమైన అభిమానంతో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విలక్షణంగా నిలిచారు. 1972 నుండి 1978 వరకు విద్యా,సాంస్కృతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగుపర్చేలా, విద్యా నిధులను పెంచేలా, బోధనా విధానాల్లో మార్పులు చేయడంలో ఆయన గొప్ప శ్రమ చేశారు. గురుకుల విద్యాలయాల స్థాపన, అనాథ బాలబాలికల వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేశారు. అంతేకాకుండా పాఠ్య పుస్తకాల్లో తెలుగు మాధుర్యాన్ని పటిష్ఠంగా నిలిపే దిశగా వ్యవస్థాపక చర్యలు చేపట్టారు.

సాంస్కృతిక శాఖా మంత్రిగా ఆయన చేసిన సేవలు తెలుగు భాషా సంస్కృతికి చిరస్థాయిగా నిలిచేలా చేశాయి. తెలుగు నిఘంట ువుల రూపకల్పనకు ప్రభుత్వం స్థాయిలో ప్రోత్సాహం కల్పించారు. పాఠశాలలలో తెలుగు అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు, నాటక కళల ప్రోత్సాహానికి నిధుల కేటాయింపు వంటి చర్యలు ఆయన కృషిలో భాగం. తెలుగు భాషాభిమానిగా ఆయన చూపిన తపన అసాధారణమైనది. 1975లో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలను విజ్ఞాన, సాంస్కృతిక మహా కార్యక్రమంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ మహాసభల అనంతరం స్థాపించబడిన అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం స్థాయిలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టికి ప్రతీకగా నిలిచింది.

ఆయన స్థాపించిన "జగతి" అనే సంస్థ వేదికగా నాటక రంగానికి అపూర్వ సేవలు అందించారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన కళాకారులనుప్రోత్సహిస్తూ అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించారు.కళ అంటే కేవలం వినోదమేగాక, విలువల బోధనా మాధ్యమమన్న అవగాహనతో ఆయన కళారూపాలను ఎంపిక చేసుకున్నారు. వ్యక్తిగతంగా ఆయన నాటక రచయితగా, ప్రదర్శకునిగా ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించారు. సాహిత్యంపై ఆయనకు ఉన్న అవగాహన, భాషాపట్ల ఉన్న ప్రేమ ఆయన రచనల్లో స్పష్టంగా ప్రతిఫలించాయి. "సాహిత్యసేవ", "మాజీమంత్రి ఆత్మకథ" వంటి రచనలు ఆయన అనుభవాల సంకలనం మాత్రమే కాదు, తెలుగు సమాజానికి ఓ దర్పణం. మహాభారతంపై ఆయనకు ఉన్న లోతైన అధ్యయనం ద్వారా ప్రజలకు నైతిక విలువలు బోధించే కార్యక్రమాలు చేపట్టడం మరో విశిష్టత. దేశంలోని అనేక ప్రాంతాల్లో మహాభారతంలోని ధర్మ సిద్ధాంతాలపై ప్రసంగాలు చేశారు. ఆయన ప్రవచనాలలో భాషా మాధుర్యం తోపాటు ప్రజల హృదయాలకు హత్తుకునే శక్తి ఉండేది.

అవనిగడ్డ నియోజక వర్గానికి ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చెరిగిపోని గురుతులుగా నిలిచాయి. విద్యా, నీటి పారుదల, రహదారులు, మత్స్యకారుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో ప్రణాళికా బద్ధంగా పని చేసారు. 1977లో దివి సీమను కుదిపేసిన చాపడిపోటు తుపాను సందర్భంగా సహాయ చర్యలను సమన్వయ పరచడంలో ఆయన పాత్ర అపూర్వమైనది.


ఆయన సేవలకు గుర్తుగా దివి సీమను మెరుగు పరిచే పులిగడ్డ – పెనుమూడి వంతెనకు ఆయన పేరు పెట్టడమే కాక, భవదేవరపల్లిలో "మండలి వెంకట కృష్ణారావు ఫిషరీస్ పాలిటెక్నిక్" స్థాపన ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగునునింపారు. ఆయన కుమారుడు మండలి బుద్ధప్రసాద్ కూడా తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, గాంధేయ వాదంతో కూడిన రాజకీయ జీవితం గడపారు. 1997 అక్టోబర్ 27న ఆయన పరమపదించారు. కానీ ఆయన ఆశ యాలు, కార్య పద్ధతులు, విలువలు నేటికీ ప్రజల మనసుల్లో స్పష్టంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం సంక్షిప్తంగా చెప్పదగినదేమీ కాదు.అదిఒక చరిత్ర, అదిఒక విద్యా పాఠం, అది ఒక సాంస్కృతిక సంజీవని. మండలి వెంకట కృష్ణారావు మనకు చూపిన మార్గం ౹ ప్రజాసేవ పట్ల అంకిత భావం, భాషపట్ల అభిమానం, సమాజం పట్ల నిబద్ధత కలిగిన జీవన రీతికి ప్రతినిధి. ఆయన ఆదర్శ జీవితం తెలుగుజాతికి ఒక విలువైన పాఠశాల. ఈ రోజుల్లో సార్ధకమైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న సమాజానికి ఆయన జీవితం ఒక పుట కథ కాదు ౹ ఒక చరిత్ర గ్రంథం.భావి తరాలకు సందేశం, మార్గదర్శకం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

# చంద్రునిపై తొలి అడుగు వేసిన మానవుడు ఆర్మ్‌స్ట్రాంగ్

## నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జయంతి

**నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ ౹ ఈ పేరు వినగానే మానవ శాస్త్ర విజ్ఞాన సాధనలో అత్యున్నత ఘట్టం స్మరణ లోకి వస్తుంది. ఆయన చంద్రుడిపై తొలిసారిగా అడుగు పెట్టిన వ్యక్తిగా, కేవలం అమెరికాకే కాదు, ప్రపంచ మానవ జాతి విజయ గాథలకు సజీవ చిహ్నంగా నిలిచాడు. ఒక వైపు వైమానిక శాస్త్రానికి మార్గదర్శకుడై, మరోవైపు మానవ కలలకు సాధ్యతను నిరూపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. అందుకే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితం ఓ అధ్యాయంగా, ఆధ్యాత్మికంగా కూడ మానవోన్నతికి సంకేతంగా మారింది. నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ ౹ అంతరిక్ష పరిశోధనకు, మానవ శాస్త్ర సాహసాలకు సజీవ సంకేతంగా నిలిచిన ఒక ప్రతిభాశాలి. అమెరికా దేశానికి చెందిన ఈ వ్యోమగామి, పైలట్, ఏరోనాటికల్ ఇంజనీర్, విద్యావేత్తగా అనేక రంగాలలో తన సత్తా చాటాడు. 1969 జూలై 20న చంద్రుడిపై అడుగుపెట్టిన తొలి మానవునిగా ఆయన పేరును శాశ్వతంగా చరిత్రలో లిఖించు కున్నారు.**



1930 ఆగస్టు 5న అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలోని వాపాకొనెటా అనే పట్టణంలో ఆయన జన్మించారు. బాల్యము నుంచే విమానాలపై ఆకర్షణతో ఆయన ఆకాశాన్ని తాకే కలలతో పెరిగాడు. 16వ ఏట ప్రైవేట్ పైలట్ లైసెన్స్ పొందిన ఆర్మ్‌స్ట్రాంగ్, పర్డ్యూ విశ్వ విద్యాలయంలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ అభ్యసించాడు. కొరియన్ యుద్ధ సమయంలో అమెరికన్ నేవీలో పైలట్‌గా పనిచేసి అనేక యుద్ధ వాహనాలపై విజయవంతమైన సాహసాలను నిర్వహించాడు. యుద్ధం తర్వాత వైమానిక పరిశోధనలో తలమునక లయ్యాడు.

1955లో నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్‌లో ప్రయోగాత్మక పైలట్‌గా చేరిన ఆర్మ్‌స్ట్రాంగ్, అధిక వేగం గల విమానాల పరీక్షలలో విశేషంగా పాల్గొన్నాడు. 1962లో నాసా వ్యోమగాముల బృందంలోకి చేరిన తర్వాత ఆయన ప్రయాణం మరింత పురోగతిని సంతరించుకుంది. 1966లో జెమినీ 8 మిషన్‌లో కమాండర్‌గా వ్యవహరించి అంతరిక్షంలో తొలిసారిగా డాకింగ్ అనే సాంకేతికతను విజయవంతంగా నిర్వహించాడు. ఇది చంద్ర యానానికి కీలకమైన సాంకేతిక విజయంగా పరిగణించ బడింది.

1969 జూలై 16న ప్రారంభమైన అపోలో 11 మిషన్, మానవజాతి చరిత్రలో విశిష్ట ఘట్టంగా నిలిచింది. ఈ మిషన్ ద్వారా చంద్రునిపై మానవుడి అడుగుపెట్టే యత్నానికి శ్రీకారం చుట్టారు. ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్‌లు ఈ మిషన్‌లో భాగస్వాములయ్యారు. జూలై 20న చంద్రుడిపై ఈగిల్ లూనార్ మాడ్యూల్ విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఆర్మ్‌స్ట్రాంగ్ తొలిసారి చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టి, మానవ చరిత్రను కొత్త దిశలో నడపించాడు. "ఈ ఒక్క అడుగు మనిషికి చిన్నదైనా, మానవ జాతికి గొప్ప ముందడుగు" అని పలికిన ఆయన మాటలు శాశ్వతంగా చెవుల్లో మ్రోగుతూనే ఉంటాయి. ఆ సంఘటనను ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60 కోట్ల మంది ప్రత్యక్షంగా టెలివిజన్ ద్వారా వీక్షించారు.

చంద్రయానం అనంతరం ఆర్మ్‌స్ట్రాంగ్ నాసా నుండి పదవీ విరమణ చేసి, సిన్సినాటి విశ్వ విద్యాలయంలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేశాడు. ఆయన జీవితమంతా నిరాడంబరంగా, ప్రజల కీర్తికి దూరంగా, విజ్ఞాన నిష్ఠతో గడిపాడు. ప్రభుత్వాలకు సాంకేతిక సలహాలు అందిస్తూ, అంతరిక్ష పరిశోధనల భవిష్యత్తుకు దోహదం చేశాడు. యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన ఆయన, భౌతిక శాస్త్రం పట్ల అవగాహన పెరిగేలా చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అయినా, ఎక్కడా తన ఘనతను కొనియాడు కోలేదు.

2012 ఆగస్టు 25న ఈ మహోన్నత వ్యక్తి కన్నుమూశాడు. ఆయన మరణానికి అమెరికా మాత్రమే కాక ప్రపంచ దేశాలన్నీ శోకసంద్రంలో మునిగిపోయాయి. నాసా కేంద్రాలు, పాఠశాలలు, రహదారులు ఆయన పేరుతో స్థాపించ బడ్డాయి. ఆర్మ్‌స్ట్రాంగ్‌జీవితగాథ యుగయుగాల పాటు యువతలో ఆత్మ విశ్వాసాన్ని, కలల సాధన తపనను నూరిపోస్తుంది.

ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం శాస్త్రీయ మైలురాయి కాదు – అది మానవోన్నతిని ప్రతిబింబించిన ఆత్మ నిష్ఠ అడుగు. శూన్యాకాశంలో భూమివాసి వేసిన ఆ అడుగు, మానవ బుద్ధికి, సంకల్పానికి, విజ్ఞానాన్వేషణకు సాక్ష్యంగా నిలిచింది. ఒక సాధారణ వ్యోమగామిగా ప్రయాణం ప్రారంభించిన ఆయన, మానవ చరిత్రలో ఒక గొప్ప ఆధ్యాత్మిక నడకను ఆవిష్కరించిన మహా పురుషుడిగా నిలిచిపోయాడు.భూమి నుంచి చంద్రుని దాకా విస్తరించిన ఆ నడక – ప్రతి మనిషిలోని కలల పక్షికి రెక్కలుగా నిలిచింది.

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఓ శక్తిమంతమైన శాస్త్ర విజ్ఞానికుడు మాత్రమే కాదు, మానవ కలల విశ్వ దీప్తి. ఆయన జీవితంలో ప్రతి అడుగు, ప్రతి విజయం మానవ జాతికి ఒక ఆశ, ఒక ఉత్తేజం. చంద్రునిపై వేసిన అడుగుతో ఆయన భూమిపై ఎన్నో తరాలకి దారి తెరిచాడు.

ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం ఒక శాస్త్రీయ ప్రగతికి సంకేతం మాత్రమే కాదు, అది మానవ శక్తి,కలలు, విజ్ఞానం, ప్రగతికి ప్రతీక. ఆయన జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. నిరంతరం శ్రమిస్తూ, శాంతంగా విజయం సాధించిన ఆర్మ్‌స్ట్రాంగ్ చరిత్రలో అక్షరాలా వెలుగుతున్న నక్షత్రంగా నిలిచి పోతారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

## వర్షాకాలంలో ఈ జాగ్రత్తలు పాటించండి..
# జలుబు, దగ్గు అస్సలు మీ దరి చేరవు!

**వర్షాకాలం ఎండల నుంచి ఉపశమనం కలిగించినప్పటికీ, జలుబు, దగ్గు వంటి వ్యాధులు రావడానికి సహకరిస్తుంది. ఈ సీజన్‌లో వాతావరణంలో తేమ, వర్షాల సమయంలో ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గుల కారణంగా.. జనాలు తరచూ జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. ఈ సీజన్‌లో గాలిలో ఉండే వైరస్‌లు, బ్యాక్టీరియా మరింత చురుగ్గా మారతాయి, ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది.**

పిల్లలు, వృద్ధులు, ఇప్పటికే ఉన్న వ్యాధులు ఉన్నవారు వంటి బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు దీనికి త్వరగా బలైపోతారు. అలాగే, వర్షంలో తడవడం, తడి బట్టలు వేసుకోవడం వల్ల జలుబు, జ్వరం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటప్పుడే మనల్ని మనం రక్షించుకోవడంతో పాటు మన రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం.

సాధారణ జలుబు, జ్వరాన్ని తేలికగా తీసుకోవడ వల్ల కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొవలసి వస్తుంది. మనం పదేపదే ఇలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ల బారిన పడినప్పుడు మన శరీరంలోని రోగనిరోధక శక్తి బలహీనపడటం ప్రారంభమవుతుంది. దీని కారణంగా శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది, ఎలాంటి పని చేయాలనిపించదు. ఇది మన నిద్రపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. జలుబు, జ్వరం తగ్గకుండా ఇలానే కొనసాగితే, శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. అందువల్ల, సకాలంలో చికిత్స మరియు జాగ్రత్త చాలా ముఖ్యం.



**వర్షాకాలంలో జలుబు, దగ్గు మన దరిచేరకుండా ఉండాలంటే ఏం చేయాలి!**

వర్షాకాలంలో జలుబు, దగ్గు వేగంగా వ్యాప్తి చెందే ఇన్ఫెక్షన్ కాబట్టి, వాటి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడం చాలా ముఖ్యం అని ఢిల్లీలోని ప్రముఖ హాస్పిటల్ వైద్యుల ప్రకారం.. వర్షాకాలంలో జలుబు, దగ్గు బారిన పడకుండా ఉండాలంటే ఈ కచ్చితంగా ఈ జాగ్రత్తలు పాటించాలని అంటున్నారు. ముందుగా మనం వర్షంలో తడిసిపోకుండా చూసుకోవాలి, ఒకవేలా అనుకోకుండా వర్షంలో తడిచినా వెంటనే వెంటనే బట్టలు మార్చుకుని వేడి నీటితో స్నానం చేయండి. శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి తేలికపాటి వెచ్చని దుస్తులు ధరించండి. పసుపు పాలు, తులసి అల్లం టీ లేదా కషాయం వంటి వేడి పానీయాలు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే తేలికపాటి, వేడి ఆహారాన్ని తినండి, చల్లని వస్తువులను తీసుకోవడం తగ్గించండి.

దానితో పాటు మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, నిమ్మ, ఆమ్లా, నారింజ వంటి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోండి. రోజుకు ఒకసారి ఆవిరి పట్టడం వల్ల, ముఖ్యంగా గొంతు నొప్పి ఉంటే, ఉపశమనం లభిస్తుంది. లక్షణాలు తీవ్రమైతే, వైద్యుడిని సంప్రదించండి. ఇంటిని శుభ్రంగా ఉంచండి, ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా తరచుగా చేతులు కడుక్కోండి.

## ద్రాక్ష పండ్లు ఎక్కువగా తింటే..
# ఆ సమస్యలకు రెడ్ కార్పెట్ వేసినట్టే

Nutritional Benefits of Grapes


బరువు పెరుగుతుంది ద్రాక్ష పండ్లను ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ద్రాక్ష చాలా తియ్యగా ఉంటుంది. ఇందులో కేలరీల పరిమాణం చాలా ఎక్కువ. అధిక కేలరీల తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. విటమిన్-కె, థయామిన్, ప్రొటీన్, కొవ్వు, పీచు, కాపర్ ద్రాక్షలో ఉంటాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది.

**విరేచనాలు..** తమకు అవసరమైన దానికంటే ఎక్కువ ద్రాక్షను తినే వ్యక్తులు, విరేచనాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ద్రాక్ష తియ్యగా ఉండటం వల్ల కడుపు సమస్యలు వస్తాయి. అందుకే కడుపుబ్బరం వచ్చినప్పుడు ద్రాక్షను ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని అంటారు.

**కిడ్నీ సమస్యలు..** మధుమేహం, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షను ఎక్కువగా తినకూడదు. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. దయాబెటిక్ రోగి రక్తంలో చక్కెర స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. ద్రాక్షను ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల మూత్రపిండాలు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**అలర్జీ సమస్య..** ద్రాక్షపండ్లను ఎక్కువగా తినేవారికి చేతులు, కాళ్లలో కూడా అలర్జీ సమస్య ఉండవచ్చు. ద్రాక్షలో ద్రవ ప్రోటీన్ బదిలీ ఉంది. ఇది అలెర్జీ సమస్యలను కలిగిస్తుంది. దీని వల్ల ముఖంపై దురద, దద్దుర్లు, వాపులు వస్తాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల కూడా అనాఫిలాక్సిస్ వస్తుంది.

**గర్భధారణలో ఇబ్బందులు..** ద్రాక్షలో పాలీఫెనాల్ అనే మూలకం ఉంటుంది. దీని కారణంగా, పుట్టబోయే బిడ్డలో ప్యాంక్రియాటిక్ సమస్యలు కనిపిస్తాయి. గర్భధారణ సమయంలో ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల గర్భధారణ మధుమేహం వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.



## మొలకెత్తిన వెల్లులి పడేస్తున్నారా.? మీ నష్టపోయినట్టే..

మొలకెత్తిన పండ్లు, కూరగాయల వినియోగం గురించి వేర్వేరు వ్యక్తులు విభిన్న అభిప్రాయాలను కలిగి ఉంటారు. మొలకెత్తిన పండ్లు లేదా కూరగాయలు ఆరోగ్యానికి హానికరం అని చాలా మంది నమ్ముతారు. కానీ, ఇది తప్పని నిపుణులు అంటున్నారు. మొలకెత్తిన పండ్లు, కూరగాయాలు మన శరీరానికి ఎంతో మేలే చేస్తాయి. అందులో కొన్ని మాత్రం ప్రత్యేక ప్రయోజనాలు అందిస్తాయి. ఈ లిస్టులో తప్పక చేర్చాల్సింది మాత్రం వెల్లులినే.

**క్యాన్సర్ నివారణలో ...**
నేటి కాలంలో, ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి వేగంగా పెరుగుతోంది. అసమతుల్య ఆహారం, సరైన జీవనశైలి కారణంగా లక్షలాది మంది ప్రజలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. మొలకెత్తిన వెల్లుల్లిని తీసుకోవడం క్యాన్సర్ నివారణలో



చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది.

**గుండె జబ్బులను నివారిస్తుంది..**
మొలకెత్తిన వెల్లుల్లిని రోజూ తీసుకోవడం వల్ల తీవ్రమైన గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. మొలకెత్తిన వెల్లుల్లిలో ఉండే ఎంజైమ్‌లు ఆరోగ్యకరమైన గుండెను ప్రోత్సహించడానికి పని చేస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల హార్ట్ బ్లాక్ సమస్య రాకుండా కాపాడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ....**
మొలకెత్తిన వెల్లుల్లిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మీ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు పని చేస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్, వాసల్ అటాక్ ప్రమాదం కూడా తగ్గుతుంది.

**స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో**
వెల్లుల్లిలో రక్తం గడ్డకట్టకుండా నిరోధించే ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది మొలకెత్తిన వెల్లుల్లిలో అధిక పరిమాణంలో ఉంటుంది. ఇది స్ట్రోటమ్, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది.

# వర్షాకాలంలో వేప దివ్య ఔషధం..
## ఆ సమస్యలన్నీ హాంఫట్ స్వాహా..

చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణం వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి.





**మధుమేహం నివారణిగా వేప ఆకు:**
వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది.

**ఉదర సమస్యలు దూరం:** వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్నికాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియో గం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది.



**మొటిమల సమస్యకు చెక్:**
శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది.

**వైరల్ ఫీవర్ నియంత్రణ కోసం వేప ఆకులు:** వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొ దలైన సమస్యలను తొలగిం చడంలో వేప సహాయపడు తుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజన కరంగా పరిగణించబడతాయి.

**శ్వాసకోశ సమస్యలు నుంచి ఉపశమనం:** వేపలోని యాంటీ బాక్టీరి యల్, యాంటీవైరల్, యాంటీమైక్రో బయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమ స్యలను దూరం చేయడంలో సహాయపడ తాయి. దగ్గు, ఊపిరితి త్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

## మరిన్ని కష్టాల్లో అనిల్ అంబానీ..
## డజనుకు పైగా బ్యాంకులకు ఈడీ నోటీసులు..!

నినాదం మార్కెట్

రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి వివరాలను కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు ఆంగ్లపత్రిక ఎన్‌డీటీవీ కథనంలో పేర్కొంది. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడీ నుంచి నోటీసులు వెళ్లాయి. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్‌లను అడిగినట్లు తెలుస్తోంది.



గత వారం రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్‌ను అరెస్టు చేశారు. ఆయన బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ. పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఆయనపై ప్రయోగించారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు లభించిన రూ.3,000 కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు జరుగుతోంది. ఇది 2017-19 మధ్యలో జారీ అయింది. ఈ కేసులో గత వారం కీలక పరిణమాలు చోటుచేసుకొన్నాయి. ఈనెల 5న తమ ఎదుట హాజరుకావాల్సిందిగా అనిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదుచేయనుంది. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా రాబోయే రోజుల్లో సమన్లు జారీ చేయనున్నారు. కొన్నాళ్ల క్రితం ఈ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించిన అనంతరం.. అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. జులై 24 నుంచి మూడు రోజుల పాటు ఈ సోదాలు జరిగాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ ఈ చర్యలు చేపట్టింది.

## బ్లాక్‌డీల్: పేటీఎం నుంచి యాంట్ గ్రూప్ ఔట్!



ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం నుంచి యాంట్ గ్రూప్ పూర్తిగా వైదొలగనుంది. పేటీ ఎంలో ఉన్న మిగిలిన 5.4 శాతం వాటాను బ్లాక్‌డీల్ ద్వారా పూర్తిగా విక్రయించనుంది. గోల్డ్ మన్ శాక్స్ఇండియా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా సేల్ నిర్వహిం చను న్నాయి. మంగళవారం జరగబోయే ఈ బ్లాక్‌డీల్‌లో భాగంగా ఒక్కో షేరు ఫ్లోర్‌ప్రైస్‌ను రూ.1020గా నిర్ణయించినట్లు తెలిసింది. దీని విలువ సుమారు రూ.3,845 కోట్లుగా ఉండ బోతోంది. సోమవారం మార్కెట్ ముగిసే సమ యానికి పేటీఎం షేరు విలువ రూ.1078.20తో పోలిస్తే 5.4 శాతం డిస్కౌంట్‌కే షేర్ల విక్రయం జరగనుంది. పేటీఎం మాతృ సంస్థ అయిన వన్97 కమ్యూనికేషన్స్‌లో గడిచిన రెండేళ్లలో పలు సంస్థలు తమ వాటాలను విక్రయించాయి. వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే, జపాన్‌కు చెందినసాఫ్ట్‌బ్యాంక్ తమవాటాలు విక్రయిం చాయి. అలీబాబాకు చెందిన యాంట్ గ్రూప్ కూడా 2023 ఆగస్టులో 10.3శాతం వాటాను, ఈ ఏడాది మే నెలలో 4 శాతం వాటాను విక్ర యించింది. తాజాగా మిగిలిన వాటానూ విక్రయించబోతోంది. దీనిపై అటు పేటీఎం గానీ, యాంట్ గ్రూప్ గానీ స్పందించలేదు.

## భారత్‌పై రూ.96,000 కోట్ల భారం

దిల్లీ: భారత ఎగుమతులపై అదనపు సుంకాలు, జరిమానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు స్పందనగా రష్యా చమురు దిగుమతులను తగ్గించుకుంటే, భారత్‌పై ఏటా 9-11 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.78,000-96,000 కోట్లు) భారం పడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు, దిగుమతి దేశంగా భారత్ ఉంది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రాయితీ ధరలకు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుని భారత్ గణనీయంగా లబ్ధి పొందింది. యుద్ధానికి ముందు భారత దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం 35-40 శాతానికి చేరింది. ఫలితంగా భారత దిగుమతి భారం తగ్గి, రిటెయిల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటానికి దోహదపడింది.



రష్యా నుంచి వచ్చిన రాయితీ ముడిచమురును శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత చమురు కంపెనీలు రికార్డు లాభాలను నమోదు చేయగలిగాయి. అయితే, భారత వస్తువులపై 25 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించారు. రష్యా చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తే అదనంగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ 25% సుంకాలను ఇప్పటికే నోటిఫై చేయగా, జరిమానా విషయంలో స్పష్టత రాలేదు. రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల దిగుమతులను వచ్చే జనవరి నుంచి ఐరోపా సమాఖ్య (ఈయూ) నిషేధం విధించడంతో, రాబోయే రోజుల్లో భారత సంస్థల ఇబ్బందులు రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. గతేడాది ముడిచమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. భారత్‌లోకి రోజుకు వచ్చిన 1.7-2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటా 50 శాతం కంటే ఎక్కువగా ఉంది. రష్యా చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారాపై ఈయూ గత నెలలో ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఐరోపాకు అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా రిలయన్స్ ఉంది. 2024లో రోజుకు సగటున 2 లక్షల బ్యారెళ్లు, 2025లో 1,85,000 బ్యారెళ్లను ఈ కంపెనీ ఎగుమతి చేసింది. రష్యా చమురును వినియోగించుకుని గత రెండేళ్లలో రిలయన్స్ తన రిఫైనింగ్ మార్జిన్‌లను పెంచుకుంది. తాజా ఆంక్షల నేపథ్యంలో ఐరోపాయేతర మార్కెట్లపై రిలయన్స్ దృష్టి పెట్టొచ్చు.


## లాభాల్లో ముగిసిన సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలుబీ మెటల్, ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జులై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దానికంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు మన మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు, డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. ఈ క్రమంలోనే మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల



మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,765.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,599.91) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,093.19 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 418.81 పాయింట్ల లాభంతో 81,018.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.40 పాయింట్ల లాభంతో 24,722.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా స్టీల్, బీఈఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3406 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## తోడా ప్యాజ్ డాలో




చపాతీ, పరోటా, పుల్కా వంటివి తింటున్నప్పుడు పక్కన ఉల్లిపాయ ముక్క నంజుకుంటుంటే వచ్చే మజానే వేరు కదా. అయితే రొటీన్‌గా వట్టి ఉల్లిపాయ కాకుండా ఇలా ఫ్లేవర్స్‌తో ట్రై చేయండి. తిన్నవాళ్లు 'తోడా ప్యాజ్ డాలో...' అంటూనే ఉంటారు!

దీనికోసం ఉల్లిపాయలను వీలైనంత సన్నగా, గుండ్రంగా తరిగి రింగులు రింగులుగా విడదీసి చల్లటి నీళ్లలో కొద్దిసేపు నానబెట్టుకోవాలి.

**మసాలాతో..**

**కావాల్సినవి:**
కారం, ఉప్పు - తగినంత, కొత్తిమీర - అరకప్పు, నిమ్మరసం - అరచెంచా, పచ్చిమిర్చి - 2, ఆవనూనె - చెంచా, చాట్ మసాలా లేదా గరం మసాలా - చెంచా.
తయారీ: చల్లటి నీళ్లలో నానబెట్టిన ఉల్లిపాయల ముక్కలను నీళ్లలోంచి వంచుకుని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో కారం, ఉప్పు, కొత్తిమీర, చిన్నచిన్నగా తరిగిన పచ్చిమిర్చి, చాట్ మసాలా, ఆవనూనె, నిమ్మరసం అన్నీ వేసి మొత్తం కలిసేలా కలిపేయాలి.

## క్రీమీ క్రీమీగా..



**కావాల్సినవి:**

పెరుగు - 6 చెంచాలు, క్రీమ్ - కొద్దిగా, మిరియాల పొడి - చెంచా, యాలకుల పొడి - అర చెంచా, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర - అరకప్పు, కరిగించిన వెన్న కొద్దిగా.

**తయారీ:**
ఒక గిన్నెలోకి నానబెట్టిన కొన్ని ఉల్లిపాయల ముక్కలను తీసుకొని అందులో పెరుగు, క్రీమ్, మిరియాల పొడి, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి, యాలకుల పౌడర్, కరిగించిన వెన్న, కొత్తిమీర వేసి బాగా కలపాలి.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో రికార్డులు తప్పనిసరి

## ప్రజా మన్ననలు పొందేలా 'ప్రజా పాలన' సాగుతుంది

### జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును నిత్యం పర్యవేక్షిస్తూ, ప్రజా సంబంధాలను మెరుగు పరుచుకుంటూ ప్రజా మన్ననలు పొందేలా కాంగ్రెస్ 'ప్రజా పాలన' సాగుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం, డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను అధికారులు ప్రత్యేక చొరవ చూపి సత్వరమే పరిష్కరిస్తున్నారని, అందుకే ప్రజావాణిపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 4 (నినాదం):** రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్ అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా గతంలో అదనపు కలెక్టర్ గా పని చేసిన ఎం.వి.భూపాల్ రెడ్డి ఏసీబీ కేసులో అరెస్ట్ కావడంతో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ గారికి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగినది. ప్రస్తుతం ప్రతిమా సింగ్ గారు మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ప్రభుత్వం హెచ్ఎండీఏ బుద్దపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీగా పని చేస్తున్న శ్రీ కె.చంద్రా రెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## ఉప్పల్ మాల బస్తీ అభివృద్ధికి.. రూ.కోటి 22 లక్షలు

### మంజూరు పత్రాలను బస్తీవాసులకు అందజేసిన కార్పొరేటర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు4(నినాదం):** ఉప్పల్ డివిజన్ మాల బస్తీ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.32 లక్షలు, ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్న ట్లుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ మాల బస్తి కమ్యూనిటీ హాల్ మరియు గ్రేవ్ యార్డ్ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, సంజీవ, వెంకటేష్, రవి,నవీన్,శేఖర్, బాబురావు, రమేష్, హరిబాబు, బాల్‌రాజ్, నర్సింగరావు, పద్మా రావు, రాజు, పద్మారావు, బాలు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, ప్రభు,వర్ధన్,సుమన్, భాబి, రాజు కుమార్,హరి కృష్ణ, కృష్ణ, యాదయ్య ,ప్రభాకర్, ప్రశాంత్, భాను, మురళి, అభిలాష్, కన్నయ్య పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్ మనుచౌదరి

### ఎక్స్పైరీ డేట్ చూసి రోగులకు మందులు అందించాలని సూచనలు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు4 (నినాదం):** వంద మందిరోగులకు ఎక్స్పైరీ డేట్ చూసి జాగ్రత్తగా ఇచ్చి అందులో ఒక్కరికి డేట్ చూడకుండా ఇస్తే వంద మందిరోగులకు చేసిన వైద్యం కనిపించకుండా పోతుంది. అందుకే ఫార్మసి సిబ్బంది ఎప్పటికప్పుడు మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ ఆన్ లైన్ లోనే కాకుండా మ్యానువల్ గా కూడ రిజిష్టర్లను నిర్వహిస్తూ.. అప్రమత్తంగా ఉంటూ పేషంట్లకు మందులు పంపిణీ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం ఘట్కేసర్ మండలంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎ ఎన్ సి ఎన్ని కేసులు విస్ అయితున్నాయి, పరీక్షలకు రానివారిని ఏవిధంగా గుర్తిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ సి పరీక్షలకురానివారిని గుర్తించి ఆశావర్కర్లు, ఎఎంసిల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. ప్రతి నెల ఎన్ని కేసులు సి సెక్షన్ అవుతున్నాయని, సి సెక్షన్ వరకు వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా పేషంట్లకు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఇన్ పేషంట్లు గా ఉన్న చిన్నారులతో ఏమైంది ఇప్పుడు ఎలా ఉంది, ఎం చదువుతున్నారు , జ్వరం తగ్గిపోతుంది అని కలెక్టరు మాట్లాడారు. ఎస్సెన్షియల్ మెడిసిన్ ఇన్డెంట్ ను పరిశీలించి, మందులు ఎలా తెప్పిస్తున్నారని అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీని పరిశీలించిరోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని,ఇక్కడ ఎన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ లేని పరీక్షలు ఎక్కడ చేయిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎక్స్ రే విభాగాన్ని పరిశీలించి డిజిటల్ ఎక్స్ రే ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఫోటోగ్రఫి మిషిన్స్ ను పరిశీలించి 5 మిషిన్లు సరిపోతున్నాయా అని కలెక్టరు అడుగగా, సరిపోతున్నాయని మెడికల్ ఆఫీసర్ సమాధానమిచ్చారు. ఓపి పేషంట్ల నమోదు రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్ డేట్ అవుతుందా అని కలెక్టర్ ఆరా తీసారు. కలెక్టర్ ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించి, అవసరమైన వైద్య పరికరాలకు, మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ వేసి తనకు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహాసీల్దారు రజని, మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలిలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

### సీఐగా బాధ్యతలు స్వీకరించిన సైదయ్య



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు4,(నినాదం):** శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నియోజకవర్గంలోని మౌలాలిలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు అయింది. నూతన పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదయ్య నియమితులయ్యారు. మైనంపల్లి హనుమంతరావును కలిసిన ఇన్స్పెక్టర్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి శాంతిభద్రతల పరిరక్షణలో తమదైన పాత్ర పోషించాలని ఇన్స్పెక్టర్ కు సూచించారు. పోలీస్ స్టేషన్ భవనం కోసం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడిన మైనంపల్లి నూతన మౌలాలి పోలీస్ స్టేషన్ భవనం కోసం మున్సిపల్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో మాట్లాడి మౌలాలి పరిధిలో ఉన్న వార్డు కార్యాలయాన్ని ప్రస్తుతం మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని మైనంపల్లి కోరారు. ఇందుకుగాను వారు సమ్మతించినట్లు మైనంపల్లి పేర్కొన్నారు. మౌలాలిలో ఉన్న కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఖాళీ స్థలంలో మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కోటిన్నర రూపాయలు నిధులు మంజూరయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం ఆగస్టు 15వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు మైనంపల్లి పేర్కొన్నారు. మైనంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన మౌలాలివాసులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి చేసే వరకు విశ్రమించబోను

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చేసే వరకు విశ్రమించబోనని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, హెచ్ పి పెట్రోల్ పంపు నుండి పైప్ లైన్ రోడ్డు కల్వర్ట్ వరకు, ఏ ఎస్ రాజు నగర్ కాలనీలలో రూ. 1 కోటి 49 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు, బిటి రోడ్ల నిర్మాణం పనులకు, ఓపెన్ జిమ్ నిర్మాణము పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజక వర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది. రాబోయే రోజులలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీలలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలలో కలుషిత నీరు.. చర్యలు తీసుకోండి



### • కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో గత కొద్ది రోజుల్లో నుండి మంజీరా వాటర్ కలుషిత నీరు వస్తుందని స్థానికులు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి జలమండలి జిఎం సునీల్ కుమార్ మేనేజర్ నవీన్ తో కలిసి పరిశీలించి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజు, ఉమర్, కృష్ణవేణి, సంతోషి, యాదమ్మ, కుమార్, బబితా, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## మహా గర్జనకు లక్షలాదిగా తరలిరండి

### టీఆర్‌విఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్



**జవహర్‌నగర్ ఆగస్టు 4 (నినాదం ):** వికలాంగుల ఆత్మబంధువు స్ఫూర్తి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించే దివ్యాంగుల చేయూత పింఛనుదారుల మహా గర్జన సదస్సుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి లక్షలాదిగా తరలిరావాలని టి ఆర్ వి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి టిఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్న ఆదేశానుసారం సోమవారం జవహర్ నగర్ లో దివ్యాంగులు, చేయూత పింఛన్దారుల తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి ఆర్ వి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులకు దివ్యాంగులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు ఇతర సామాజిక వర్గాల వారికి నాలుగు వేల రూపాయల పింఛన్ పెంచుతామని దివ్యాంగులకు 6000 పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలైనా పెన్షన్ దారుల హామీని నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. సమాజంలో వెనుకబడిన ఉన్నటువంటి దివ్యాంగులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఇకనైనా వారికి పెంచిన పెన్షన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు చేనేత కార్మికులకు ఇతర సామాజిక పింఛన్దారులకు ఇచ్చిన హామీలను తక్షణమే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

## అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలి

### కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 4 (నినాదం) :** 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీ- వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) పై కలెక్టర్ జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు ఈ నెల 11న అల్బెండజోల్ మాత్రలు వేయడానికి మరియు ప్రతి విద్యార్థికి మాత్రలు వేసేలా చూసుకోవడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ అల్బెండజోల్ మాత్రలు వేసుకుని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లలకు ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, మట్టి, గడ్డిలో పాదరక్షలు లేకుండా ఆడటం వల్ల శరీరంలోకి నులి పురుగులు ప్రవేశించి కడుపు నొప్పి, రక్తహీనత, వాంతులు, బరువు తగ్గడం, ఆకలి వేయకపోవటం, అలసట వంటి సమస్యలు వస్తాయని అన్నారు. చిన్నారులకు పిల్లలకు సిరప్, 2-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పూర్తి మాత్రలు అందిస్తామని, దీని కోసం సంబంధిత పాఠశాలల్లో సైన్స్ టీచర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ఆయన వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, డిఆర్‌డిఎ పిడి శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, డిఇఓ సుశీందర్ రావు, ఇతర జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులు



**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం):** మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని చిన్మయి మార్గంలో నెలకొన్న వర్షపు నీటి ప్రవాహం వెళ్లడానికి ఏర్పాటుచేసిన వెంట్ చిన్నగా ఉండడం వల్ల వరద నీటి ప్రవాహం సజావుగా ప్రవహించడం లేదని డిసి జకియాసుల్తానా, ఏసీపీ శ్రీనివాస్, ఈఈ లక్ష్మణ్, టి పి ఎస్ సంగీత, డి ఈ లౌక్య దృష్టికి తీసుకెళ్లారు. వెంట్ వెడల్పు పెంచడానికి అడ్డుగా ఉన్న రెండు ఇండ్లను మార్కింగ్ చేశారని వారికి నష్టపరిహారం చెల్లించి వెంట వెడల్పు పెంచి మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ



**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం):** ప్రజా సమస్యలపై సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో జరిగిన ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. మచ్చ బొల్లారం లోని తుర్కపల్లిలో పలు సమస్యలపై ప్రజావాణిలో డిసి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు ముఖ్యంగా కొన్ని రోజులుగా స్ట్రీట్ లైట్స్ వీధి దీపాలు వెలుగుడం లేదని డ్రింకింగ్ వాటర్ సరైన టైంలో రావడంలేదని బాక్స్ డ్రై న్ లో చెత్తాచెదారం నిండి ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మంద శోభన్ బాబు, మంద ఆనంద్ ,రమేష్ నాగు, దేవ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ వరసిద్ధి వినాయక, అభయాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ హెూమ్స్ కాలనీ, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిర, మహిళ జనరల్ సెక్రటరీ యశోద పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల ఆగస్టు 04( నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పెద్ద వేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు షాబాద్ మాజీ జెడ్పిటిసి పెద్దవేడు గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతి రెడ్డి, రవి,మల్లేష్ గౌడ్,యాదయ్య,రాఘవేందర్,సాయి,అంజి రెడ్డి, జి.శ్రీధర్ తదితరులకు అవినాష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, మోసం చేసి, అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కేటీఆర్ తో కలిసి పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్న నర్సింహారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి, బండోని అశోక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, బాలరాజ్, ప్రసాద్, మాణిక్య రెడ్డి, సిహెచ్ నరేష్ రాజు, తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు

### డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ

### జెండా ఊపి రైలును ప్రారంభించిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు4,(నినాదం):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఈనెల 7న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును సోమవారం ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, బొంతు రామ్మోహన్,మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ,చెర్లపల్లి, కాప్రా కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీసు ఎదుట వికలాంగుడి నిరసన



**మెట్ పల్లి ఆగస్టు 04 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మర్రిపెల్లి రాజ గంగారం అనే వికలాంగుడు తన ఇంటికి వెళ్లేందుకు దారి ఇవ్వడం లేదని గత 8 సంవత్సరాలుగా పోరా టం చేస్తున్నాడు. కానీ అటు ఆర్డీవో ఇటు ఎమ్మార్వో ఎంపీడీవో ఎవరు కూడా సంవత్సరాల పొడుగున న్యాయం చేయడం లేదని నిర్ణయించిన ఆయన ఇయ్యాల జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పడుకుని నిరసన తెలిపాడు. మర్రిపెల్లి రాజు అనే వికలాంగుడు జగిత్యాలలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి చేరుకున్న అతను తనకు న్యాయం చేయాలని, 8 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఇంటికి వెళ్లేందుకు దారి ఇప్పించాలని వేడుకున్నారు. నిరసన తెలుపుతున్న బాధితుడి వద్దకు చేరుకున్న పోలీసులు అధికారుల వద్దకు తీసుకెళ్లారు. న్యాయం చేస్తానని హామి ఇవ్వటంతో ఆందోళన విరమించాడు.

## మొదటి తప్పుగా భావించి కార్యదర్శిపై సస్పెన్షన్ ఎత్తి వేయాలి

**రెండు చోట్ల విధులతోనే ఈ పొరపాటు**
**పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి**



జగిత్యాల ఆగస్టు 4 (నినాదం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నిజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నాడనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని రాజన్న తప్పును మొదటి తప్పుగా భావించి సస్పెన్షన్ ఎత్తి వేయాలని ఆ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడారు. సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్నకు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండలోను ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందన్నారు. ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న సహాయకుడికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధికి కృషి

**కోటి 36 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ**
**జగిత్యాలకు 50 కోట్లు మంజూరిచ్చిన ముఖ్యమంత్రి**
**రాష్ట్రంలోనే జగిత్యాల మున్సిపల్‌కు అత్యధిక నిధులు**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 4(నినాదం) :** జగిత్యాల పట్టణాభివృద్ధికి ప్రజల సహకారం తోనే కృషిచేస్తున్నానని సి. ఎం. రేవంత్ రెడ్డి జగిత్యాల పట్టణానికి 50 కోట్ల నిధుల మంజూరివ్వగా అంచనాలు రూపొందిస్తున్నా మని, నేడు కోటి 36 లక్షల పనులకు భూమి పూజ చేయడం జరిగిందని రాష్ట్రంలోనే జగి త్యాల మున్సిపల్ కు అత్యధిక నిధులిచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని 47,48,1,2,5,7 వార్డులలో ఓక కోటి 36 లక్షల రూపాయాలతో చేపట్టనున్న వివిధ పను లకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రజల సహ కారం తోనే చేపట్టడం జరుగుతోందన్నారు. పట్టణ పచ్చదనం కోసం పరిశుభ్రత కై ప్రజల సహకారం అవసరమన్నారు. పట్టణ ప్రజలు తమ ఇండ్లళ్ళలోని చెత్త ను తడి పొడిగా వేరుచేసి ఇవ్వాలన్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇస్తామని టి. ఆర్. నగర్ లో 116 మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. జగిత్యాల అభి వృద్ధి విషయం లో తాను కట్టుబడి వున్నా నని పట్టణ మాస్టర్ ప్లాన్ కు కొందరు అడ్డుప డడంతో అభివృద్ధి కి ఆటంకం కలిగిందన్నా రు. ప్రజల మద్దతుతో పట్టణ అభివృద్ధి ని చెప్పడతానని ఈ సందర్బంగా ఎమ్మెల్యే అన్నారు. మోతే చెరువు పారిశుధ్యానికి 3 కోట్ల 50 లక్షల మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల కు అత్యధిక నిధులు వస్తున్నాయని ఇప్పటికి రాష్ట్రంలో అత్యధిక నిధులు పొందిన మున్సిపల్ గా జగిత్యాల నిలుస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమి షనర్ స్పందన, ఏవో శ్రీనివాస్, డి ఈ వరుణ్, ఏఈ శరన్ తో పాటు తాజామాజీ చైర్మన్ అడువాల జ్యోతి తోపాటు ఆయా వార్డుల తాజా మాజీ కౌన్సిలర్లు, ప్రజలు ఉన్నారు.

## హరిత పాఠశాలల ర్యాంకింగ్‌కు యూనిసెఫ్ సహకారం అవసరం



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో (నినాదం):** జిల్లాలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి యూనిసెఫ్ సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో యూనిసెఫ్ బ ఒదంతో నిర్వ హించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, సుస్థిర పారిశుధ్యం, పరిశుభ్రత తదితర అంశాలతో పాటు జాతీయస్థాయిలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్ మెరుగుపరిచేందుకు సహకారం అవసరమని తెలిపారు. జిల్లాలో విద్య, వైద్యం, అంగన్వాడి శాఖలలో చేపట్ట బోయే సేవా కార్యక్రమాలకు యూనిసెఫ్ సహకారం ఉంటుందని బ ఒదం సభ్యులు తెలిపారు. జిల్లాలో యూనిసెఫ్ సహకారంతో చేపట్టిన పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను గురించి ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్‌లో కలెక్టర్ వివరించినందున కలెక్టర్‌ను యూని సెఫ్ బ ఒదం సన్మానించింది. ఈ సమావేశంలో యూనిసెఫ్‌వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్, ఫణీంద్ర, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్తలు రమేష్, వేణు పాల్గొన్నారు.

# పదవులు లేకున్నా.. పార్టీ కోసం పని చేస్తున్నాం

**కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు కరువు**
**అధైర్య పడకండి అండగా ఉంటాం**
**తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**





**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ జెండాను పట్టుకొని ఉన్నామని పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలకు ఆదరణ కరువవుతుందని, అలాంటి వారిని గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు సమస్యలను విన్నవించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ ముద్దుబిడ్డ పూదరి శివకుమార్ గౌడ్. చలో బిసి కార్యక్రమంలో భాగంగా ఢిల్లీకి బయలు దేరిన క్రమంలో అదే ట్రైన్ లో ప్రయాణం చేస్తున్న రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను శివకుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు . అనంతరం వారితో మాట్లాడుతూ సుమారు 18 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ పార్టీ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వస్తున్నానని, గత పది సంవత్సరాలుగా తన భార్య పూదరి రేణుక సైతం పూర్తిస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీకి సేవలందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రేణుక శివ కుమార్ గౌడ్ జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో పార్టీ పెద్దలు ఏ కార్యక్రమాన్ని నిర్వహించిన చురుకుగా పాల్గొంటూ పార్టీ ఆదేశాలను పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. శివ కుమార్ గౌడ్ చెప్పిన అంశాలను విన్న తర్వాత మీనాక్షి నటరాజన్ ఎన్ని సంవత్సరాలుగా పార్టీలో సేవలు చేస్తున్నప్పటికీ ఎందుకు మీకు న్యాయం జరగలేదు అని ప్రశ్నించారని శివకుమార్ గౌడ్ తెలిపారు. దానికి బదులుగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, గతంలో సరైన నాయకత్వం లేక హుజురాబాద్ నియోజకవర్గంలో కిందిస్థాయి నేతలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని గత పది సంవత్సరాలుగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడి పని చేస్తామని ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అంతేకాకుండా పార్టీలో మొదటి నుండి జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు దక్కడం లేదని వలసనేతలకు అవకాశాలు ఇస్తున్నారని దీని పై ప్రత్యేక దృష్టి సారించి పార్టీ కోసం కష్టపడి నాయకులకు గుర్తింపు ఇవ్వాలని వారిని కోరినట్లు శివకుమార్ గౌడ్ తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన మీనాక్షి నటరాజన్ అధైర్య పడకండి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని వలస నేతలను ప్రోత్సహించాల్సిన అవసరం లేదని అన్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారిని కచ్చితంగా పార్టీ హైకమాండ్ గుర్తిస్తుందని వారికి సరైన సమయంలో తగిన గుర్తింపు ఇస్తుందని ఆమె హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మీరు చేస్తున్న సేవలు అభినందనీయమని భవిష్యత్తులో కూడా మీ దంపతులు ఇలాగే పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం హలో బీసీ చలో ఢిల్లీ

**బీసీ రిజర్వేషన్లు సాధించడమే బీసీల లక్ష్యం**
**దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు**




**జమ్మికుంట: ఆగస్టు 4( నినాదం):** బీసీల రిజర్వేషన్ కోసం ఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియో జకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురా బాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయ కులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరుగుతుంది.బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని ని లదియాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్, మాజీ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్, సీనియర్ నాయకులు శివ, సాహెబ్ హుస్సేన్, అప్సర్, కమలాపూర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని ఆత్మహత్య



**మల్యాల, ఆగస్టు 4( నినాదం):** మండల కేంద్రానికి చెంది న ముకుంద ఆదిరెడ్డి (59 )అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. మల్యాల ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు లారీ బిజినెస్ చేస్తూ జీవనం కొనసాగించేవాడు తను చేస్తున్న బిజినెస్ లో నష్టాలు రావడంతో గత కొన్ని రోజులుగా మానసికంగా బాధప డుతూ ఆదివారం రాత్రి తన ఇంటి గదిలో సీలింగ్ ఫ్యాను కు ఉరేసుకున్నాడు. తెల్లవారుజామున మృతుని భార్య లేచి చూసేసరికి ఉరి వేసుకున్నట్లు కనిపించగా వెంటనే జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. మృతుని కుమారుడు విక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయితే తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాల సీజ్

**అనుమతి లేదని సీజ్ చేసిన ఎంఈవో**




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 4(నినాదం) :** ఎలాంటి అను మతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాల నిర్వహిస్తున్నా రని జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి గాయత్రి ఆ పాఠశాల ను సోమవారం సీజ్ చేశారు. పట్టణంలోని జవహర్ రోడ్డు లో నూర్ మసీద్ పక్కన శ్రీ చైతన్య పాఠశాల ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే పాఠశాలను నడిపిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకుల ఫిర్యాదు తో స్పందించిన అర్బన్ ఎం.ఈ.వో తన సిబ్బంది తో కలిసి వచ్చి విద్యార్థులను ఇంటికి పంపించి ఆ పాఠశాల ను సీజ్ చేశారు.

## మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరం



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల మైనార్టీ గురుకుల పాఠశాల (బాలికలు) లో డాక్టర్ సంధ్యారాణి,ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈవైద్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దగ్గు జలుబు చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది, జ్వరంతో బాధపడుతున్న నలుగురు విద్యార్థిని లకు రక్తపూత లు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది, ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి, మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్గున్యా మెదడువాపు, టైఫాయిడ్ జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, మైనార్టీ గురుకుల పాఠశాల (బాలికలు) ప్రిన్సిపాల్ నదియా ఫర్నాజ్, స్టాఫ్ నర్స్ రాణి, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త సరిత, శైలజ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మర్రివాని పల్లెలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సందర్శన



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం) :** ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో మల్లారెడ్డి యునివర్సిటీకి చెందిన వ్యవసాయ విద్యార్థులు రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కార్యక్రమం లో భాగంగా పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ పిఆర్ఏ గ్రామీణ సక్ష వేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామం లో ఉన్నటు వంటి వనరులను గుర్తించడం, వాటిని ఉపయోగించి వాళ్లు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో చూపించడం, అలాగే వారికి సంభందించిన ప్రధాన సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు చూపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కె.విద్య, పి.శ్రీజ, ఎం.శ్రీజ, జె.శ్రీనిత, జి.విద్య, బి.శ్రియ, పి.శ్వేత, సి.హెచ్. తేజ తో పాటు గ్రామ ప్రజలు, రైతులు, కెవికె శాస్త్రవేత్త మహేష్ ఆర్ ఏ డబ్ల్యు ఈ పి కోఆర్డినేటర్ అంజలి ఆర్ ఏ డబ్ల్యు ఈ పి ఇంచార్జి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యం

**పసి పిల్లల ఆరోగ్యానికి తల్లి పాలు మేలు**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**జగిత్యాల ఆగస్టు 4 (నినాదం) :** ఆరోగ్య వంతమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని, పిల్లల శారీరక ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో మేలు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణం 33 వ వార్డులోని అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఆరోగ్య తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఈ నెల1వ తేదీ నుండి ప్రారంభించిన తల్లిపాల వారో త్సవాలు 7వ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. తల్లి దం డ్రులు తమ పిల్లల అత్యుత్తమ సంరక్షణ ను అందించడంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, ప్రసవం అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ ముఖ్యమైనదని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాకంగా పిల్లల ఆరోగ్య పరిర క్షణకు అంకితభావంతో కృషి చేస్తుందని తెలిపారు. ఆడపడుచులకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, పట్టణ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, అంగన్ వాడి సూ పర్ వైజర్ అలవాల భారతి, టీచర్లు సాయిశ్వరీ, జయ నీలిమ, 33వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ చిటిమెళ్ళి రంజిత్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,వార్డు మహిళలు పాల్గొన్నారు.

## అబద్ధాలు మానుకో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**నాడుమీ నాన్న, నేడు నువ్వు పోలీసులను కార్యకర్తల్లా వాడుకుంటున్నావ్**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు**



**జగిత్యాల ఆగస్టు 4 (నినాదం) :** పోలీసుల కాపలా పెట్టుకొని కార్యకర్తల్లా వాడుకున్నది నాడు మీ నాన్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నేడు ఎమ్మెల్యేగా నువ్వు అని, అబద్ధాలు మానుకో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హెచ్చరించారు. సోమవారం సమావేశంలో జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పోలీసుల కాపలా పెట్టుకొని కార్యకర్తల్లా నాడు మీ నాన్న, నేడు మీరు కూడా వాడుకోవట్లేదా? అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నా రని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎక్స్ వేదికగా ఆరోపిస్తూ డిజిపి కి ఫిర్యాదుచేస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అందరికీ స్వేచ్ఛను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని,గత ప్రభుత్వం లాగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం లేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతలైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులు కాళేశ్వరం ప్రాజెక్టు చూడానికి వెళ్లకుండా అడ్డుకున్నది మీ ప్రభుత్వం కాదా? అని కనీసం నిరసన తెలిపే అవకాశం లేకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసారని వెల్లడించారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఇది గమనించాలని గుర్తు చేశారు. ప్రజల్ని పక్కదోవ పట్టించడం, ఒకరి ఒకరిని కల్వకుంట చేయడం కల్వకుంట్ల కుటుంబానికి వెన్నటిపెట్టిన విద్యనేనని విమర్శించారు. అసత్య ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేయడం ఇప్పటి కైనా మానుకోవాలని ఆయన సూచించారు. యూరియా పంపిణీకి జింక్ కొనుగోలుకు ముడిపెట్టి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన యూరియా కన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 2166 మెట్రిట్ టన్నుల యూరియా అధికంగా జూలై 31నాటికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిజంగానే పోలీసు వ్యవస్థను వాడుకోవాలనుకుంటే బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు మాని అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాలని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హితవు పలికారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి ఎంగిలి తెలవని పింగిళి

**పదవులకు వన్నెతెచ్చిన రమేష్**
**బీఆర్ఎస్ యూత్ నాయకులు అర్జున్ కొండ**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం) :** రాజకీయంగా ఎన్నో పదవులను అలంకరించి పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు పింగిలి రమేష్ అని, అత్యుత్తమ పదవుల్లో ఉన్నప్పటికీ అవినీతి ఎంగిలి తెలవని మహోన్నతమైన నాయకుడని టిఆర్ఎస్వి యూత్ నాయకులు అర్జున్ కొండ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా ఉండి అంచలంచెలుగా గ్రామస్థాయి నాయకుడిగా ,సర్పంచుగా, మండల అధ్యక్షుడిగా నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలు కృషిచేసిన నిరంతర కార్యశీలి, మార్కెట్ చైర్మన్గా, ప్రస్తుతం కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న పింగిలి రమేష్ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్ రాపర్తి అఖిల్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## పశువుల వ్యాధుల పట్ల సకాలంలో స్పందించాలి

**-కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**



**మహదేవపూర్ ఆగస్టు 4, ( నినాదం ):** పశువుల వ్యాధుల పట్ల సకాలంలో స్పందించి చికి త్సను అందించాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధి కారులకు ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూ పాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా అమల వుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో అమలవు తున్న బ్లూటన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం, వ్యాక్సిన్లు మరియు ఔషధ నిలువలు కోల్డ్ చైన్ నిర్వహణ పై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెటర్నరీ సేవలను మరింత బలోపేతం చేయడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పశువుల ఆరోగ్య సంరక్షణ యంత్రాంగానికి తగు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతుల లోపాలపై లిఖిత పూర్వక నివేదికను సమర్పించాలని వెటర్నరీ డాక్టర్ రాజబాబుకు సూచించారు. అనంతరం బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, పశువుల ఆసుపత్రి సిబ్బంది హరినాయక్, నాగభూషణం, లక్ష్మణ్, లావణ్య, ముదాసిర్ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారం



**మహాదేవపూర్ ఆగస్టు 4, ( నినాదం ):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరి యల్ ట్రస్ట్ వారు పురస్కారా లను అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల ఆవరణలో గత మార్చిలో పదో తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పున మండలంలోని 19 మంది విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ అవార్డులను మండల విద్యాధికారి ప్రకాష్ బాబు చేతుల మీదుగా మెమొంటో మరియు శంకర్ నారాయణ డిక్షనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రకాష్ బాబు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం అభినందనీ యమని ఈ పురస్కారాలు భవిష్యత్తులో విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ, జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సరిత, ప్రభాకర్ రెడ్డి, శరత్, మల్లేశం తోపాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో నేటి నుంచి స్పాట్ అడ్మిషన్లు

**మల్లాపూర్ ఆగస్టు 4 (నినాదం) :**
మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డా జి అనిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5, 6, 7వ తేదీలో అనగా (మంగళవారం, బుధవారం, గురువారం రోజులలో) పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పాఠశాలలో పైన తెలిపిన తేదీలలో సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా జి అనిత కోరారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి "ఇందిరా భవన్" గా నామకరణం

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిది**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 4 ( నినాదం)**
ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అందరిదీ, 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అధునాతన సౌకర్యాలతో నల్గొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లాకు "ఇందిరా భవన్" అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు. పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని ,రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతే కాక ఆయానియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లెములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పటిష్టపర చడమే కాక ,పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నా మన్నారు. కోటి 20 లక్షల రూపా యలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లెముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టను న్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదా రిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్‌హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు. విజయవాడ-హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని,వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా , బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయ వీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## యూరియా కోసం రైతుల రాస్తా రోకో



**నర్సంపేట, ఆగష్టు 4(నినాదం):**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని బుదరావుపేట గ్రామంలోని హై వే మీద యూరియా కోసం రైతులు సోమవారం రాస్తారోకో నిర్వహించడం జరిగింది. బుధరావుపేట గ్రామంలోని పిఏసిఎస్ గోదాం వద్ద రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించలేని స్థితిలో ఉన్నదని భావించారు. ఓపిక నశించిన రైతులు క్యూ లైన్ లో నిలబెట్టి సరిపడా బస్తాలు ఇవ్వకపోవడంతో రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేశారు. పాకాల రైతులకు ఈ సంవత్సరం ముందస్తుగా వరి నాట్లు వేయాలని చెప్పి ఇప్పటివరకు నాట్లకు నీళ్లనివ్వలేదు. ఎరువులు అందివ్వడం లేదని ఆందోళన చేశారు.

# ఇంటింటికి బీజేపీ పథకాల ప్రచారం

**నర్సంపేట, ఆగష్టు 4(నినాదం):**
భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు సోమవారం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జాతీయ కౌన్సిల్ మెంబర్,మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ రావు, సీతారాం నాయక్ లు నల్లబెల్లి లో భారత రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి,స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు ,డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు. ఈరోజు గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే ,అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నదన్నారు. రైతు వేదికలు , పల్లె ప్రకృతివనం,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, పీఎం విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు. దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నదన్నారు. మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ లోని నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈరోజు నాలుగో స్థానానికి భారత దేశం చేరిందన్నారు. రాబోయే స్థానిక ఎంపిటిసి,జడ్పిటిసి, సర్పంచు ,వార్డ్ మెంబర్లను బీజేపీ అభ్యర్థులను గెలిపించి గ్రామాలు దినదినాభివృద్ధి అభివృద్ధి వైపు నడిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మహదేవపూర్ ఆగష్టు 4, (నినాదం):**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్యారోగ్య శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్ ఆయన పర్యటించారు. మహాదేవపూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను, ఐ సి టి సి కేంద్రంను, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొప్పారం సబ్ సెంటర్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి, ఐపీ కేసుల సంఖ్య ఎంత ఉందని, ఎలాంటి వ్యాధి సోకిన ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మహాదేవపూర్ ఐసిటిసిని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ నమోదు ప్రక్రియను, హెచ్ఐవి బాధితులకు అందుతున్న ఏ ఆర్ టీ మందులు మొదలగు వివరాలను ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్ వార్డును తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను, కేస్ షీట్లను తెప్పించుకొని రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఇంచార్జీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మహాదేవపూర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ విద్యావతి, ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డ్యూటీ డాక్టర్ సుకన్య, ములుగు దిశా సిపిఎం జ్యోతి, సిఎస్ఓ సారయ్య, హెడ్ నర్సింగ్ ఆఫీసర్లు వినయ్ కుమారి, బాలమని, ఎల్ టీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి వంద కోట్లు కేటాయించాలి

**6 జరిగే మండల బంద్‌కు ప్రజల సహకరించాలి**

**సిపిఎం మండల కమిటీ**

**వెంకటాపురం(నూగూరు) ఆగష్టు 04,(నినాదం) :**
మండలంలో పరిధిలో ధ్వంసం అయిన రోడ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి అన్నారు సోమవారం నాడు మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమాన్ని పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిస్థాయిలో ధ్వంసం అయినవని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలని డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణాన్ని ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో నాణ్యత నాణ్యమైన రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. రాళ్లవాగు బ్రిడ్జితోపాటు, కుక్క తోర్రె, బ్రిడ్జి కూడా కూలడానికి సిద్ధంగా ఉందని పై రెండు బ్రిడ్జిలను వెంటనే కొత్త బ్రిడ్జిల నిర్మించాలని నిర్మించాలని అయినా డిమాండ్ చేశారు. రోడ్లకు నిధులు వచ్చేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ఈ రోడ్ల విధ్వంసనానికి కారణమని విమర్శించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ ఈనెల 6 తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని మండలంలోని రామ చంద్రాపురం, ఆలుబాక, ఎదిర,లతో పాటు మండల కేంద్రంలో కూడా పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తమ ఆదాయం కోసం ఇసుక ర్యాంప్ లకు అనుమతులు ఇచ్చి, ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేసిందని ఆరోపించారు ఇప్పుడున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు దశల వారి పోరాటం చేస్తున్నామని ఇకనైనా ప్రభుత్వ స్పందించాలని డిమాండ్ చేశారు. మండలంలో యాకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు 40 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెల జరిగే బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన, దళిత సంఘాలు, బీసీ సంఘాలు సహకరించాలనీ, అలాగే వ్యాపారస్తులు ఉద్యోగులు, విద్యార్థులు ప్రజలు సంపూర్ణ బంద్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం జిల్లా నాయకులు కుమ్మరి శీను వంక రాములు, మండల నాయకులు పి శ్రీను, పి రాంబాబు, కే వెంకటేశ్వర్లు, ఈ శీను, ఎస్ రంగయ్య, పి కృష్ణ, టీ నాగేశ్వరరావు, చిట్టెం ఆదినారాయణ కే మాణిక్యం, జి ప్రసాదు, ఎస్ దేవి, నిర్మల, బి సాంబి పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన




కమలాపూర్ ఆగస్టు 4 (నినాదం) తల్లి పాల వారోత్సవాలలో బాగంగా మండల కేంద్రంలో గల 1,4,5,6 అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులకు గంట లోపల ముర్రుపాలు ఇవ్వాలన్నారు. ఈ ముర్రుపాలు శిశువులకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్లు శనిగరపు పద్మ,పచ్చిమాట్ల తిరుమల, మౌటం పద్మ కుమారి,పూర్ణిమ, ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు మల్లిక, ఉపాధ్యాయులు సువర్ణ, సంధ్య, తల్లులు,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం



**కమలాపూర్ ఆగస్టు 4 (నినాదం):**
గ్రామాల్లో ట్రాక్టర్ యాజ మానులు అక్ర మంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని స్థానిక సి ఐ హరి కృష్ణ తెలిపారు. మండ లంలోని నెరెళ్ల గ్రామం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి బాబు,సి ఐ హరికృష్ణ, తహశీల్దార్ కె సురేష్ లు సోమవారం ట్రాక్టర్ యజమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ,ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఉచితంగానే ఇసుక రవాణా చేయాలని, కేవలం రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారుల నుండి తీసుకోవాలన్నారు. సి ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ట్రాక్టర్ యజమానులు ఇసుక సరఫరా చేయాలని,ఒక వేళ రాత్రి వేళలో కాని,పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి ఇందిరమ్మ లబ్ధిదారులకు టోకెన్లు జారీ చేశామన్నారు. ఆ ఇసుక టోకెన్లు ఉన్న ట్రాక్టర్ లు మాత్రమే ఇసుక సరఫరా చేయాలన్నారు. పోలీసులు తనిఖీ చేసినట్లయితే విధిగా ఆ టోకెన్లను చూపించాలని తెలిపారు. టోకెన్లు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్ యజమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే రాష్ట్రస్థాయి అవార్డు సాధించాం

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్‌లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంపూర్ణతా అవార్డు సాధించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహాముత్తారం, పలిమెల మండలాలను యాస్పి రేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్య ం, వ్యవసాయ, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సమీక్ష...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వ హించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజల ను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రసంగ పాఠం తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. ఇందుకుగాను అన్ని శాఖల అధికా రులు 5వ తేది వరకు ప్రగతి నివేదికలు ఇవ్వాలని వారం రోజుల ముందుగానే సమా చారం ఇవ్వడం జరిగిందని మంగళవారం వరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమా ర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు?

**కోదాడ,ఆగష్టు 4(నినాదం):**
నకిలీ హాజరు నమోదవడంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనంతగిరి మండలానికి చెందిన రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులపై ఉన్నతాధికారులు సీరియస్ అయినట్లు తెలుస్తుంది. డి ఎస్ ఆర్ అప్లికేషన్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు ఫోన్ నుండి ఫోన్‌కు లైవ్ ఫోటోలకు బదులుగా వారి నకిలీ ఫోటోలను అప్‌లోడ్ చేశారని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు చార్జ్ మెమో జారీ చేశారని సమాచారం. ఈ విషయంపైతప్పనిసరిగా మూడు రోజులలో వివరణ ఇవ్వాలని సంబంధిత కార్యదర్శులకు జిల్లా అధికారులు నోటీసులను పంపించినట్లు తెలుస్తుంది.

## అక్రమ నిర్మాణ తొలగింపునకు బందోబస్తుకే పంపాం

**- సీఐ డి నరేష్‌కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని మంజూర్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణం తొలగించేందుకు బందోబస్తుగా తమ సిబ్బంది వెళ్లారని సీఐ డి నరేష్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అభ్యర్థన మేరకే పోలీసు సిబ్బందిని పంపించామే కానీ ఎవరి నుంచి ఎటువంటి ఒత్తిడులు లేవని ఆయన తెలిపారు. కేవలం విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభ్యర్థన మేరకు మాత్రమే పోలీసు సిబ్బందిని పంపించామని, ఈ విషయంలో అక్కడ సీసీ రోడ్డు వేసే ప్రదేశం ప్రైవేటు స్థలమా లేక పబ్లిక్ స్థలమా అనే విషయాన్ని మున్సిపాలిటీ అధికారులే నిర్ణయిస్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆధార్ కార్డుతో ఎరువులు తీసుకునే అవకాశం కల్పించాం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులకు ఎరువులు అందించడంతో పాటు పాసుపుస్తకాలు లేని రైతులకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఎరువులు తీసుకునే అవకాశాన్ని కల్పించామని జల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీ వ్యవస్థను సమీక్షించే భాగంగా సోమవారం రేగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి చెందిన ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, ఎరువుల నిల్వలు, కొనుగోలు రసీదుల పుస్తకాలను పరిశీలించి ఎరువుల సరఫరా మరియు పంపిణీపై అధికారులను ప్రశ్నించారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సూచించారు. జిల్లాలో ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతుందని, ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ అవసరాల మేరకు ఎరువులు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో పారదర్శకతను పాటించాలని, దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రతి రోజూ అప్‌డేట్ చేయాలని, అక్రమాలను సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేగొండ తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని టౌన్ ఆగస్టు 04 (నినాదం) :** 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీపీ, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు బాలుర నుండి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథని, ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలోస్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటల నుండి ఎంపీసీ విభాగంలో, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. 2025 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా తమ యొక్క ఒరిజినల్ విద్యార్హత పత్రాలు ( టీసీ, మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు) వెంట తీసుకురావాలని ఆయన సూచించారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 04 (నినాదం):** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 4( నినాదం ):** జిల్లా ఎస్పీ కే. నరసింహ సోమవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల గ్రామాలు, కాలనీలు, పట్టణాల లో పెట్రోలింగ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని మహిళ కేసులలో ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అపరిచిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ మ్యాప్ గ్రామాల సరిహద్దులను, కేస్ ఫైల్స్ ,కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్ ,సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. సిఐ రాజశేఖర్ , ఎస్ఐలు బాలునాయక్, యాకూబ్, సిబ్బంది అంజన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రీల్ హీరోలను కాదు
# రియల్ హీరోలను ఆదర్శంగా తీసుకోవాలి

### ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర





**కోదాడ,ఆగస్టు 4(నినాదం):** విద్యార్థి తమ జీవితంలో సినిమాలో నటించే రీల్ హీరోలను కాకుండా, రియల్ హీరోలైన తల్లిదండ్రులు, టీచర్స్, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ కాలేజీ లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ జీవితంలోనే విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులపై
# ఒత్తిడి తగ్గించండి

### -పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(నినాదం):** ఉపాధ్యాయులపై ఆన్లైన్ రిపోర్టుల పని భారం , మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ, పాఠశాల నిర్వహణ, పాఠశాల పరిరక్షణ తదితర బాధ్యతలతో ఉపాధ్యాయులపై ఒత్తిడి విపరీతంగా ఉందని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు అన్నారు. సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ఈస్గాం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో విద్యాశాఖ అధికారులే కాకుండా రెవెన్యూ, పంచాయతీరాజ్ ...తదితర శాఖలవారు పాఠశాలలో పర్యవేక్షణ పేరు తో పాఠశాలలను సందర్శించి పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఫలితంగా ఉపాధ్యాయులకు మానసిక ఒత్తిడి పెరుగుతుందనీ, దాని ప్రభావం వలన విద్యా ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అధికారులు పాఠశాల మౌలిక వసతులు కల్పన కొసం కృషి చేయాలని , విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు.ఇటీవల చేసిన వర్క్ ఎడ్జస్ట్మెంట్ ఉత్తర్వులు ను రద్దుచేసి ఉపాధ్యాయ పదోన్నతుల అనంతరం వర్క్ అడ్జస్ట్మెంట్ ను చేయాలని కోరారు.సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలతో పాఠశాలలో నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతున్న దన్నారు. ఒక్కొక్క ఉన్నత పాఠశాలలో సగంమంది ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైతే పాఠశాల తరగతి గదులు నిర్వహణ చాలా కష్టమవుతుందన్నారు. కాంప్లెక్స్ సమావేశాలను రోజుకు ఒకటి లేదా రెండు సబ్జెక్టుల చొప్పున నిర్వహించే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్నిటిని మంజూరు చేయాలని, సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల కరువు భత్యం విడుతల వారిగా కాకుండా పూర్తి మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు కోర్టు తీర్పు అమలపరిచి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రతన్ గైన్,వికాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు గుర్తింపు బిజెపితోనే



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు04(నినాదం):** కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీయేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లా మనోహరరెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎంబి గార్డెనులో జరిగే చేరికల కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావు హాజరవుతారని అన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడితో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొంటారని తెలిపారు. దాదాపు రెండువేల మందితో ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నల్లా మనోహరరెడ్డి చేరిక బిజెపికి అదనపు బలం కానుందని, అసలైన కార్యకర్తలకు గుర్తింపు బిజెపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాలో ఊహించని విధంగా బిజెపి ఎదుగుతోందని ఇదే పరిస్తితి కొనసాగితే మునిసిపల్, జడ్పిటీసీ, ఎంపిటీసీ, సర్పంచులను అత్యధిక స్థానాల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం, జంగ చక్రధరరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్ష సమ్మయ్య,అక్కెపల్లి క్రాంతి, మౌటం నర్సింగం,మంథెన క్రిష్ణ, కొమల్ల మహేష్, అమరగాని ప్రదీప్,తూడి రవీందర్,భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్,కాసనగొట్టు విజయ్,శివంగారి సతీష్,మేరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో
# ఎన్ఎస్పిపిసి 2025 సర్టిఫికెట్లు అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు04(నినాదం):** గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు నేషనల్ స్టూడెంట్ పర్యావరణ క్విజ్ కాంపిటీషన్ (ఎన్ ఎస్.సి.పి.2025) మినిస్ట్రీ అఫ్ ఎడ్యుకేషన్ నుండి విడుదలైన ఎన్ ఎస్ పి సి 2025 పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా గాయత్రి కళాశాల విద్యార్థులు సుమారు 100కు పైగా క్విజ్ కాంపిటీషన్లో పాల్గొని ఎన్.ఎస్.పి.సి 2025 సర్టిఫికెట్స్ పొంది విజయభేరి మోగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని సర్టిఫికెట్లని అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హాజరైనప్పుడే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని అలాగే డిగ్రీ సబ్జెక్ట్స్ కాకుండా కాంపిటీటివ్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, పెంపొందించుకోవడానికి డిగ్రీ మంచి ప్లాట్ ఫామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్,నాక్ కో ఆర్డినేటర్ శారద,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



**మంథని ఆగస్టు 4 (నినాదం):** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం శ్రీరామకాలనీలో శ్రీ మంజునాథ పూజ స్టోర్ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వ యం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎద గాలని ఆమె తెలిపారు. పూజా సామాగ్రిని మరెక్కడ లేనివిధంగా ర్యాక్స్ సిస్టం ద్వారా ఏర్పాటు చేయడం చాలా బాగుందని ఆమె పేర్కొన్నారు. శ్రీ మంజునాథ పూజ స్టోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## హరిహర దేవాలయంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రత్యేక పూజలు



**గోదావరిఖని ఆగస్టు 04 (నినాదం):** శ్రావణమాసం ను పుర స్కరించుకుని సోమవారం హరి హర దేవాల యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత రాఖీ సమంత లు లోక కళ్యాణం కోసం జరిపిన మహా మృత్యుంజయ హెూమం రుద్రహెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఓదెల మల్లన్న డైరెక్టర్ దంపతులకు ఆశీర్వచనాలు అందజేసిన అర్చకులు

### అర్చకులు వల్ల కొండ మహేష్, రమేష్

**సుల్తానాబాద్, ఆగస్టు 04 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బో ర్డు డైరెక్టర్ గా నియమితులైన సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన సామల యమున హరికృ ష్ణ దంపతులకు సోమవారం స్థానిక శ్రీ శివాలయం అర్చకులు వల్లకొండ మహేష్, వల్లకొండ రమేష్ లు వేద ఆశీర్వచనములు అందజేశారు. ఈ సం దర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనా రాయణ, డైరెక్టర్లు దూడం లింగమూర్తి, గందె రా జు, న్యాతరి శ్రీలత, రామచందర్, ప్రముఖులు అల్లెంకి ఆనందం, పల్లా అశోక్, అల్లెంకి అశోక్, టీ.కే. ప్రభాకర్, సామల రాజేంద్ర ప్రసాద్, రామిడి రవీందర్, నిట్టూరి శ్రీనివాస్ తదితరులు భక్తులు యమునా హరికృష్ణ దంపతులను శాలువాలతో సత్కరించారు.



## ఉద్యోగం కన్నా ప్రజాసేవే మిన్న

### -ప్రజాసేవ కై మున్సిపల్ ఉద్యోగంకు శ్రావణ్కుమార్ రాజీనామా



**పెద్దపల్లి రూరల్,ఆగస్టు 04 (నినాదం)** ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో నిత్యం తమ వార్డులో పేద ప్రజలకు హెల్పిం గ్ హాండ్స్ సేవ యూత్ ద్వారా గత సంవత్స రంగా సేవ కార్యక్రమాలు చేస్తూ,నేనున్నా అంటూ కుక్క శ్రావణ్ కుమార్ భరోసా ఇస్తున్నాడు. పెద్దపల్లి పట్టనానికి చెందిన 26 వార్డు శ్రావణ్ కుమార్ తన మున్సిపల్ ఉద్యోగానికి విరమణ రాజీనామా పత్రాన్ని సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కు అందించారు.గత 5 సంవత్సరాలుగా సానిటేషన్ విభాగంలో ఓఎస్ ఉద్యోగిగా పనిచేస్తూ ప్రజాసేవ కోసం రాజీనామా చేసినట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 26వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలని నిర్ణయించుకొని ఉద్యోగం కి రాజీనామా చేసి పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి అందించారు.ప్రజా సేవయే పరమావధిగా ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటూ ప్రజలకూ సేవ చేస్తానని శ్రావణ్ కుమార్ అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించాలి



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు04(నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రి లలో ప్రసవాలను ప్రోత్సహించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య అన్నారు.మున్నూరు కాపు సంఘం నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,పెద్దపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య కూతురు రాపెల్లి చందన అశోక్ దంపతులు ఆదర్శ దంపతులుగా ఉండేందుకు ప్రభుత్వ దవాఖానలో వైద్యం చేయించుకోగా,గత రెండు రోజుల క్రితం పెద్దపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూతురు చందన పండంటి బాబుకు జన్మనిచ్చింది.ఈ సందర్భంగా సహచర మిత్రుడైన నూగిళ్ల మల్లయ్య కూతురు దంపతులను స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ గాండ్ల మల్లేశం,కీర్తి రాజయ్య, ట్రెండ్స్ శ్రీనివాస్,కమలాకర్ తదితరులు ఆసుపత్రికి వెళ్లి బాబును ఎత్తుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన అంతర్గాం తహసీల్దార్



**గోదావరిఖని ఆగస్టు 04 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామానికి చెందిన తెలంగాణ వాణి దినపత్రిక విలేఖరి పల్లికొండ మధుకర్ను అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ వ్యక్తిగతంగా ఇంటికి వెళ్లి పరామర్శించి, భరోసా కల్పించారు. ఇటీవల మధుకర్ తన విధి నిర్వహణలో భాగంగా అనుకోకుండా ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన మోకాలికి తీవ్ర గాయం కాగా దాని ప్రభావంగా నడవలేని స్థితి ఏర్పడటంతో డాక్టర్లు శస్త్ర చికిత్స చేయగా ప్రస్తుతం ఆయన విశ్రాంతి అవసరమైనందున ఇంటికే పరిమితమయ్యారు.ఈ విషయం తెలిసిన అనంతరం, అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ శనివారం మధుకర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మధుకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. విలేఖరుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని, బాధలో ఉన్న విలేఖరులను పరామర్శించడం తమ కర్తవ్యమని తహశీల్దార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ వెంట విలేకరులు రవికుమార్, తగురం కర్ణాకర్ ఉన్నారు.

# విన్నపాలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** నస్పూర్లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదు దారులు పోటె త్తారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చి కలెక్టర్ కుమార్ దీపక్కు దరఖాస్తులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా సమస్యలను పరిష్క రించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. క్యాతనపల్లి మున్సి పల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడా లనీ కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్ధిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు. విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్కుమార్ తన దరఖాస్తులో మంద మర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. హాజీపూర్ మండలం గుడిపేట, ఆర్ అండ్ఆర్ కాలనీవాసులు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పునరావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్థాన్ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ



**సుల్తానాబాద్, ఆగస్టు 04 (నినాదం):** దాసరి రాజన్న జయంతిని పురస్కరించుకుని సు ల్తానా బాద్ లోని జెడ్.పి.హెచ్.ఎస్. (బాలికల) ఉ న్నత పాఠశాల లో నిఘంటువులు పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమాన్ని రాజన్న కుమారుడు దాసరి రమేష్ (పేటపెద్దపెల్లి జనరల్ సెక్రెటరీ), వారి మే నల్లుడు బండారి కమలాకర్ ప్రిన్సిపల్ శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల మిత్రులు కలిసి నిర్వహిం చారు. ఈ సందర్భంగా దాసరి రాజన్న హిందీ భాషా బోధన కు చేసిన సేవలను గర్ల్స్ హై స్కూల్ నిర్మాణానికి చేసిన కృషిని కొనియాడారు. అదేవిధంగా సుల్తా నాబాద్ లోని ప్రభుత్వ హైస్కూల్, సుద్దాల లోని ప్రాథమిక పాఠశాల, మద్దికుంట హై స్కూల్ లలోని మెరిట్ విద్యార్థులకు కూడా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీడి వెంకటేష్, ఉ పా ధ్యాయిని ఉపాధ్యాయులు, దాసరి రాజన్న కు టుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి



**సుల్తానాబాద్, ఆగస్టు 04(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన కోట లింగయ్య గౌడ్ (55) తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు .వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తోటి గీతా కార్మికులు లింగయ్య గౌడ్ ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చి కిత్స పొందుతూ మరణించారు. నిరుపేద కుటుం బానికి చెందిన లింగయ్య గౌడ్ కుటుంబాన్ని ప్ర భుత్వం తక్షణ సహాయం కింద 25వేలు ప్రభుత్వ ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారు చీకటి సంతోష్ గౌడ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ ఉపాధ్యక్షు లు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముప్పరితోట గౌడ సం ఘం అధ్యక్షులు పూరెల్ల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వా న్ని కోరారు.

# ప్రతి బాలింత ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలి

### అంతర్గం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్

### ముర్రుపాలు తాగిన పాప ఆరోగ్యంగా పెరుగుతుంది



**గోదావరిఖని ఆగస్టు 04 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆదేశాల మేరకు, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ అంజలి సమన్వయంతో నిర్వహించగా, ముఖ్య అతిథిగా అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ హాజరై అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ "గర్భిణీలు, బాలింతలు ప్రతి రోజు ఆకుకూరలు, పప్పులు, పాలు వంటి పోషకాహారం తీసుకోవడం అనివార్యం. ఈ ఆహారం వల్ల తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయాలన్నది నా విజ్ఞప్తి. ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రతిరోజూ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చి మీ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు," అని వివరించారు.ప్రసవం అనంతరం తల్లులు తమ ముర్రుపాలను బిడ్డలకు ఇవ్వడం అత్యంత అవసరమనీ, ముర్రుపాలు తాగిన పాప ఆరోగ్యంగా, రోగ నిరోధకతతో పెరుగుతుందని ఆయన అన్నారు. "డబ్బా పాలు, ఇతర పాలు పిల్లలకు ఇవ్వకుండా ముర్రుపాలే పాపకు బలం. గర్భధారణ చివరి నెలలలో ఆకుకూరలు, పప్పులు, పాలు వంటి పోషకాహారం తీసుకుంటే ప్రసవానంతరం తల్లికి పాలు బాగా వస్తాయి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి, అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. వారు కూడా తల్లి పాల ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా నెలనెలా సరఫరా అయ్యే బాలామృతం, కోడిగుడ్లు, పప్పు దినుసులు తల్లులు తప్పక తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా 'పింగిళి'జన్మదిన వేడుకలు

**శివాలయంలో అన్నదానం ప్రత్యేక పూజలు**

**యూత్ ఆధ్వర్యంలో సంబురాలు**

**రమేష్‌కు హరీష్ రావు ఆశీర్వాదం**

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం) :** కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ యూత్ నాయకులు, రమేష్ అభిమానులు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. రమేష్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదానం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో అలాగే ఇల్లందకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు భారీ ఎత్తున తరలివచ్చి.. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకులు జెకె, బీఆర్ఎస్వీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్, మైనార్టీ నాయకుడు జానీ, రాపర్తి అఖిల్ గౌడ్ మాట్లాడుతూ.. టీడీపీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ.. అతి తక్కువ సమయంలోనే చిన్న వయసులో మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిచి.. ప్రజలకు తన సేవలను అందించిన గొప్ప వ్యక్తి రమేష్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న సమయంలో తెలంగాణ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదుగుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ గా తన సేవలను అందిస్తున్నారని తెలిపారు. మొదటి నుంచి కూడా కార్మికుల కర్షకుల పక్షాన పోరాటం చేస్తూ.. హమాలి సంఘం నాయకుడిగా.. మార్కెట్ కమిటీ చైర్మన్ గా తన సేవలను అందించాడని అన్నారు. నిజాయితీతో కూడిన పాలనను అందించి రైతు విధేయుడుగా, వ్యాపారస్తులకు మంచి మనసున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఏకైకవ్యక్తి పింగిలి రమేష్ అని వెల్లడించారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన రమేష్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవ చేయాలని, ఆయన రాజకీయ ఎదుగుదలకు తామంతా కష్టపడి.. పార్టీలకు అతీతంగా ఆయనకు అండగా నిలబడతామని వారు పేర్కొన్నారు. "అన్నా అని పిలిస్తే.. నేను ఉన్నాను" అని వచ్చే నాయకుడు పింగిలి రమేష్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాధవరపు రవీంద్రరావు, గుండెకారి మధు, గణేష్ , వజ్జపల్లి రాజు అర్జున్ కొండ తో పాటు వందలాదిమంది యువకులు పాల్గొన్నారు.



**హరీష్ రావును కలిసిన పింగళి రమేష్..**



రమేష్ తన పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును సిద్దిపేట లోని ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ఇప్పటినుండి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అభ్యర్థులకు కొరకు కృషి చేయాలని మీకు అండగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పార్టీ అధిష్టానం ఉంటుందని ధైర్యంగా ముందుకు కొనసాగాలని సూచించినట్లు రమేష్ తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు రమేష్ పేర్కొన్నారు.

# నల్గొండను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 4( నినాదం) :** నల్లగొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవ నాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదు వులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీ పంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా



రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసి డెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాల న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు.రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాల ల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, విద్య ,ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలి పేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా మన్నా రు. కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్గాసు ఖేందర్ రెడ్డి, సాగర్ శాసనస భ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్. టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత బలోపేతం

**గీతం జాతీయ చర్చాగోష్టి ప్రారంభోత్సవంలో**

**తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**జిన్నారం ఆగస్టు 4 (నినాదం) :** గ్రామీణ ప్రజలు, భారత రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని రాజకీయ శాస్త్ర (పొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల 'సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు: చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు' జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనలతో లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు. రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు. చారిత్రాత్మక బార్డోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు, భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'మన జీవితాలను పేదలు, అణగారిన వర్గాలతో పంచుకోవడంలో ఆనందం ఉంది' అని శ్రీ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. అంతకు ముందు, శ్రీ శర్మ మహాత్మా గాంధీకి విగ్రహానికి పూలుచల్లి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు. 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' యొక్క విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ సంజయ్ జోషి వివరించారు. ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్ లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ శ్రీ కె.శ్యామ్ ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, ఆయనపై రాజ్ మోహన్ గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహూకరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహరణంగా వివరించారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ గుబ్బం అశోక్ వందన సమర్పణతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్ లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్ కుమార్ ఆర్.పటేల్, తెలంగాణలోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్‌బీ ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇన్చర్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డిబీ హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగరాజుబీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డిబీ ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డిబీ యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి తదితరులున్నారు. సర్దార్ పటేల్ రైతుల పట్ల చూపిన దార్శనికత, భారతదేశ గ్రామీణ, వ్యవసాయ పరివర్తనకు దాని ఔచిత్యంతో పాటు జాతీయ ఐక్యతను పెంపొందించడంలో దాని సహకారంపై చర్చించడానికి విద్యావేత్తలు, సామాజికవేత్తలు, పరిశోధకులకు ఈ సెమినార్ ఒక వేదికను అందిస్తోంది.





NINADAM CINEMA

# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు- అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.



# సైయారా విజయం అద్భుతం: మోహిత్ సూరి



ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్‌తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్లు వయస్సులో మొదటిసారి సెట్‌లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్‌లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావరణంలో నేను నాకు నచ్చినట్లు- ఉండగలను. సామాజిక కార్యక్రమాల్లో, ఈవెంట్‌లలో నేను మామూలుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్‌లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్‌లోనే స్నేహితులను దక్కించుకున్నాను.

# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్



**ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు**

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం.ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది.


# 'ది రాజాసాబ్' నుంచి మాళవిక స్పెషల్ పోస్టర్

దేవకన్యలా ఆకట్టకుంటున్న బ్యూటీ యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. సర్దార్-2, హృదయపూర్వం వంటి చిత్రాలతో పాటు.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అవుతుంది ఈ అమ్మడు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం కామెడీ అండ్ హారర్ బ్యాక్ డ్రాప్‌తో రూపొందుతుండగా.. దీనిపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. అలాగే రీసెంట్‌గా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టీజర్‌తో మాళవిక మరింత ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. నేడు ఈ అమ్మడు పుట్టినరోజు కావడంతో ఈ సందర్భంగా.. మాళవిక నటిస్తున్న సినిమాల నుంచి వరుస పోస్టర్స్ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే సర్దార్-2, హృదయపూర్వం నుంచి స్పెషల్ బర్త్‌డే విషెస్ రాగా.. రాజాసాబ్ నుంచి ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ విష్ చేశారు చిత్ర బృందం. రిలీజ్ చేసిన పోస్టర్‌లో వైట్ కలర్ శారీలో కనిపిస్తూ దేవకన్యలా ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది మాళవిక.




# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

**వార్-2 ప్రచారంలో హృతిక్ రోషన్**




ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వానీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్టులు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు.




# టాలివుడ్ కార్మిక సంఘాల సమ్మె

**ఉస్తాద్ భగత్‌సంగ్ షూటింగ్‌కు అంతరాయం**

టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక-టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు, మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741